విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

మంగళవారం 07 జనవరి 2025 8 పేజీలు

సీపీఐ వార్షికోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : స్థానిక సీపీఐ కార్యాలయం (శ్రీహరిరావు భవనం)లో సీపీఐ వార్షికోత్సవం పోస్టర్లను సోమవారం కృష్ణాజిల్లా కార్యదర్శి టి.తాతయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మచిలీపట్నం నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్, ఏఐఎస్ఎఫ్ మచిలీపట్నం అధ్యక్షులు ప్రకాష్, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బకాయిలు విడుదల చేయాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్రనాయకులు పాశం వెంకటేష్ డిమాండ్

విశాలాంధ్ర-తెనాలి : డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ చదువుతున్న విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న రూ.3580 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్, వసతి దీవెన, తల్లికి వందనం ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలంటూ ఏఐ ఎస్ఎఫ్ రాష్ట్రనాయకులు పాశం వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం తెనాలి, శివాజీచౌక్ నెండి సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు 200 మంది విద్యార్థులతో ర్యాలీగా వెళ్ళి సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట మిగతా 2 లో ...

పీజీఆర్ఎస్ ఫిర్యాదులు పరిష్కరించాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: పీజీఆర్ఎస్ కు వచ్చే ప్రతీ ఫిర్యాదు పరిష్కారం కావాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి 64 వినతులను జిల్లా కలెక్టర్, ఇతర అధికారులకు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం అవుతాయానే నమ్మకంతో నలుమూల ప్రాంతాల నుంచి అర్జీదారులు ఇక్కడకి మిగతా 2 లో ...

అందినకాడికి దోచుకో...

ఉమ్మడి కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో విస్సన్నపేట మండలంపై గ్రావిల్ వ్యాపారుల కన్ను పడింది. అటవీప్రాంతం, కొండలు, గుట్టలతో ఆహ్లాదాన్ని పంచే కోటిపల్లి, కొండపర్వ గ్రామాల సమీపంలోని కొండల ఉనికికి ఇది ముప్పగా మారింది.

విశాలాంధ్ర-విస్సన్నపేట : ఎన్టీఆర్ జిల్లాలోని తిరువూరు నుంచి కృష్ణా జిల్లాలోని గుడివాడ, ఏలూరు జిల్లాలోని ఏలూరు వరకు ఇక్కడి అటవీ, రెవిన్యూ పోరంబోకు స్థలాల్లో ఉన్న కొండలు పిండిగా మారి, తరలి వెళుతున్నా, అధికారయంత్రాంగం పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు వాపోతున్నారు. మండలంలోని కోటిపల్లి ప్రాంతంలోని ఉషోదయ, రత్నాలగుట్ట కొండల నుంచి కొద్దికాలం క్రితం భారీ ప్రొక్లెయిన్లు, టిప్పర్ల సాయంతో ఎ.కొండూరు మండలం వైపుగా పెద్దఎత్తున గ్రావిల్ తరలింపు జరుగుతుండగా, ఇది రాజకీయ వివాదాలకు దారి తీసింది. సవాళ్లు, ప్రతి సవాళ్లతో నియోజకవర్గంలో శాంతిభద్రత లకు సైతం విఘాతంగా మారింది. తాజాగా కొండపర్వ గ్రామం, సరిహద్దుల్లోని ఏలూరు జిల్లా మిగతా 2 లో ...

కొండపర్వలో కొండల ఉనికికి ముప్పు

తొలచివేతకు గురైన కొండపర్వ దుప్పులగట్టు

'వరికపూడిశెల' నిర్మాణాన్ని ప్రారంభించాలి

విశాలాంధ్ర-బొల్లాపల్లి : వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తే మండల ప్రజల సాగునీరు, తాగునీటి సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము డిమాండ్ చేశారు. ప్రజా దర్బార్‌లో ప్రభుత్వ చీఫ్ జీవీ ఆంజనేయులుకు రాము వినతిపత్రం ఇచ్చారు. పల్నాడు జిల్లాలోని వెనుకబడిన ప్రాంతంగా ఉన్న బొల్లాపల్లి మండలం ప్రజలు నీటి సమస్యలతో నిరంతరం ఇబ్బందులు పడుతున్నారని, ఈ ప్రాంత భూమిలో వెయ్యి అడుగుల లోతు బోరు వేసినా నీరు అందని పరిస్థితి ఉందని, అలాగే సాగర్ జలాలు కూడా అందుబాటులో లేక ఈ ప్రాంతంలో నీటి కోసం మిగతా 2 లో ...

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ అతిథి గృహాల అభివృద్ధి : మంత్రి

వివరాలు 7 లో ...

లక్ష్యాలు అధిగమించాలి

అధికారులతో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జిల్లాలోని హౌసింగ్ లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణాలు లక్ష్యాలు అధిగమించేలా హౌసింగ్ అధికారులను సమన్వయం చేసుకొని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మిగతా 2 లో ...

నిరుద్యోగులకు ఉపాధి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరం చేసి నిరుద్యోగ యువతకు ఉపాది కల్పించేందుకు సంబందిత అధికారులతో సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు కృష్ణా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్‌పై కొన్ని ఆదేశాలు ఇచ్చారని, వాటి అమలులో జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి, ఐటీఐ ప్రిన్సిపల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్, ఏపి పారిశ్రామిక మౌలిక వసతల అభివృద్ధి కార్పొరేషన్ జోనల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ తదితరులతో సబ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతి విద్యార్థికి అపార్ ఐడి జనరేట్ చేయాలని, ప్రభుత్వ ఐటిఐ, ప్రభుత్వ పాలిటెక్నిక్ తదితర విద్యా సంస్థల్లో విద్యార్థులకు రెగ్యులర్ కోర్సులతో పాటు అద్వాన్స్ కోర్సులు మీద తగిన అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్స్ లో ఏఏ బ్రాంచీలలో ఏఏ అంశాలపై వీక్లీ శిక్షణా తరగతులు నిర్వహించేది షెడ్యూల్ రూపొందించి విద్యార్థులకు తెలియజేయాలన్నారు. జిల్లాలో అన్ని ప్రైవేటు ఐటిఐ, డిప్లమా విద్యా సంస్థల్లో మిగతా 2 లో ...

నిరుద్యోగులను ఆదుకోవడంలో విఫలం

విశాలాంధ్ర-చిలకలూరిపేట : నిరుద్యోగులను ఆదుకోవటంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ సుభాని, నాయకులు జంగాల చైతన్య మండిపడ్డారు. ఏఐవైఎఫ్ నియోజకవర్గ సమావేశం చిలకలూరిపేటలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం సౌటుపల్లి చిన్న బాబు అధ్యక్షతన జరిగింది. తొలుత ఏఐవైఎఫ్ పతాకాన్ని ఏఐవైఎఫ్ మాజీ నాయకులు తాళ్లూరి బాబు రావు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన సుభాని, చైతన్యలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలతో నిరుద్యోగుల సంఖ్య నానాటికీ పెరిగిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయన్నారు. ముఖ్యంగా మూడో సారి అధికారంలోకొచ్చిన బీజేపీ ప్రభుత్వం యువతను భావోద్వేగాలతో రెచ్చగొట్టి అశాంతి పరిస్థితులను సృష్టించడం తప్ప, దేశంలోని యువతకు కావాల్సిన ఏ ఒక్క ప్రయోజనకరమైన విధానాలను తీసుకురాక పోగా నిరుద్యోగాన్ని నానాటికీ పెంచి పోషిస్తూ కార్పొరేట్ కంపెనీలకు తక్కువ వేతనానికే పనిచేయించుకొనే అవకాశాన్ని కల్పిస్తోందని అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం త్వరితగతిన డీఎస్సీని నిర్వహించి, ఏప్రిల్, మేలోగా ఉద్యోగ నియామకాలను పూర్తిచేసి రానున్న కొత్త అకడమిక్‌కు నూతన ఉపాధ్యాయులను పాఠశాలలకు పంపే ఏర్పాట్లు ఏ మాత్రం చేయడం లేదన్నారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లాకు ఏ పరిశ్రమలూ, ఏ ప్రాజెక్టులను ఏర్పాటు చేయకుండా అటు నిరుద్యోగులను, ఇటు రైతాంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుండడం బాధాకరమని అన్నారు. అదేవిధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ముఖ్యంగా వలంటీర్లను విధుల్లోకి తీసుకొని వారికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.10 వేలు గౌరవేతనం ఇవ్వాలని, వారు దాదాపు నాలుగు నెలల నుంచి పోరాటం చేస్తున్న ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. మహిళా సమాఖ్య ఏరియా కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు ప్రసంగించిన అనంతరం ఏఐవైఎఫ్ నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా సౌటుపల్లి చిన్నబాబు, కార్యదర్శిగా కె.మల్లికార్జున్, పట్టణ కన్వీనర్‌గా బి.రాంబాబుతో పాటు 11 మంది ఏరియా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులకు బకాయిలు విడుదల చేయాలి

ధర్నా చేశారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ సంజన సింహకు వినతి పత్రం ఇచ్చారు. పాశం వెంకటేష్ మాట్లాడుతూ డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ రూ.2100 కోట్లు, వసతి దీవెన రూ.1400 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని తక్షణమే విడుదల చేయాలని కోరారు. గతంలో వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విద్యార్థులకు పెద్దపీట వేస్తానని చెప్పిన జగన్ దాదాపు 5 సంవత్సరాలలో రూ.3500 కోట్లు విడుదల చేయలేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న ప్రభుత్వమైన విద్యార్థుల ఇబ్బందులను గుర్తించి తక్షణమే పెండింగులో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంటు, వసతి దీవెన డబ్బులు విడుదల చేసి విద్యార్థుల కష్టాలను తీర్చాలని ఆకాంక్షించారు. జిల్లా కార్యదర్శి యశ్వంత్ మాట్లాడుతూ కళాశాల యాజమాన్యాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఫీజు రియంబర్స్‌మెంట్, వసతి దీవెనకి అర్హులైన విద్యార్థులను పరీక్షలు రాసేందుకు అనుమతించాలని, అదేవిధంగా సర్టిఫికెట్లు కూడా విద్యార్థులకు అందజేయాలని తెలిపారు. లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ర్యాలీలో నియోజకవర్గ కార్యదర్శి చెన్నూరి సాయి, ఉపాధ్యక్షులు భూమేష్, పవన్, యశ్వంత్, దుర్గ, దినేష్, శశి, కోటి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అందినకాడికి దోచుకో...

పరిధిలోని రమణక్కపేట గ్రామాల సరిహద్దుల్లో ఉన్న కొండలు తరలివెళుతున్నట్లు ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొద్దిరోజులుగా కొండపర్వ గ్రామాన్ని ఆనుకుని అటవీ పోరంబోకు గుట్టగా ఉన్న దుప్పుల గుట్ట కొండను పెద్దమొత్తంలో తొలచి, దూరప్రాంతాలకు తరలించారు. మరోవైపు మల్లయ్యస్వామి గుట్ట, నక్కల తిప్ప, దాల్‌గట్టు ప్రాంతాలు సైతం ప్రమాదంలో పడే అవకాశం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భారీ యంత్రాలు, వాహనాలతో తమ గ్రామం మీదుగా ఈ తరలింపు సాగుతుండటంతో తమకు తీవ్ర అవస్థలు తెచ్చిపెడుతోందని కొండపర్వ గ్రామస్తులు వాపోతున్నారు. మరోవైపు తరలింపుదారులు స్థానిక మల్లయ్య స్వామి గుట్ట, గిరిజన గురుకుల పాఠశాల మీదుగా తరలింపు చేపట్టడంతో భక్తులు, విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ఇటీవల అభివృద్ధి చేసిన రహదారి కాస్తా అధ్వానంగా మారింది. ఇప్పటికైనా కొండలు, గుట్టలను తవ్వి తరలిస్తున్నవారిపై ఉన్నతాధికారులు కఠినచర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

'వరికపూడిశెల' నిర్మాణం ప్రారంభించాలి

నిరంతరం సమస్యలతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి పల్నాడు ప్రాంతంలో వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణంతో పాటు హరిశ్చంద్రపురం ఎత్తిపోతల పథకం కూడా త్వరితగతిన పూర్తయినట్లైతే బొల్లాపల్లి మండల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరకు రైతు సేవా కేంద్రాల్లో షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, నాణ్యమైన ఎరువులను, పురుగుమందులను రైతులకు అందుబాటులో ఉంచాలని, ఈ క్రాఫ్ బుక్ చేయని రైతులకు వెంటనే ఈ గ్రాఫ్ బుక్ చేసి పంటలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ జీవీ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు అబ్బులు, యోహాన్, కె.మల్లికార్జునరావు, శ్రీను, సుబ్బయ్య నాయక్, రామ్ నాయక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉపాధి

కనీసం ఒక గంట స్కిల్ అవర్ నిర్వహించి ఒరియంటేషన్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని, వాటి ఫోటోలతో నివేదిక పంపాలన్నారు. జిల్లాలోని పరిశ్రమలు ఐటిఐ, పాలిటెక్నిక్ లను అడాప్ట్ చేసుకొని వారిలో స్కిల్స్ పెంపొందేలా శిక్షణ ఇప్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి నరేష్, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి మధు, గుడివాడ ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఎల్. గౌరీమణి, జిల్లా ఉపాధి కల్పన అధికారి విక్టర్ బాబు, సీడాప్ అధికారి సుమలత, జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఆర్. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ ఫిర్యాదులు పరిష్కరించాలి

వస్తుంటారని, అటువంటి వారి సమస్యలను సావధానంగా విని, సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, ఆ పరిష్కారంతో అర్జీదారు సంతృప్తి చెందాలని సూచించారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పరిష్కారం చూపాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ,జిల్లా రెవెన్యూ అధికారి మురళి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాలు అధిగమించాలి

ఎస్.నాగలక్ష్మీ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలపై గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీవోలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతిరోజు పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ప్రసాదు, సీపీఓ శేషశ్రీ, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మీ, డ్వామా పీడీ శంకర్, భూగర్భ జలవనరుల శాఖ డీడీ వందనం, డీపీఓ సాయి కుమార్, జీఎస్‌డబ్ల్యూఎస్ జిల్లా కో ఆర్డినేటర్ మోహన్ రెడ్డి, సమగ్ర శిక్ష ఏపీడీ విజయలక్ష్మీ, ఏపీ ఎంఐపీ పీడీ వజ్రశ్రీ పాల్గొన్నారు.

కాపర్ వైర్లు చోరీ చేస్తే రౌడీ షీట్ : డీఎస్పీ

విశాలాంధ్ర-నరసరావుపేట: పంట పొలాల్లో ట్రాన్స్ ఫార్మర్‌లు దొంగతనాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ నాగేశ్వరరావు హెచ్చరించారు. రైతులు తమ పొలాలకు నీరు అందించుకునే నిమిత్తం లక్షలు వెచ్చించి ట్రాన్స్ ఫార్మర్లను ఏర్పాటు చేసుకుంటారని, కొందరు వ్యక్తులు జులాయిగా తిరుగుతూ దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. పంట పొలాల్లోని ట్రాన్స్ ఫార్మర్లను దొంగిలించి వాటిని పగలగొట్టి అందులోని కాపర్ వైర్లను అమ్ముకుంటున్నారని అన్నారు. ఐనవోలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆ విధంగా దొంగతనాలకు పాల్పడుతున్న 27 కేసులలో నిందితులు అయిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారిని జైలుకు పంపడం జరిగిందని తెలిపారు. డివిజన్ పరిధిలోని అన్ని పాత ఇనుము దుకాణాలు, స్టీల్ దుకాణాల యజమానులు కాపర్ వైర్లు దొంగలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, అటువంటి వారి సమాచారం తెలిస్తే దగ్గరలోని సంబధిత పోలిసులకు సమాచారం అందించాలని అన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదులో సరికొత్త రికార్డు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: టీడీపీ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 1 కోటి సభ్యత్వాలు చేసి సరికొత్త రికార్డు సృష్టించబోతున్నామని ఎమ్మెల్యేలు గళ్ళా మాధవి, మొహమ్మద్ నసీర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ లు పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా కోర్ట్ వద్ద టిడిపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కేంద్రాన్ని వారు ప్రారంభించిన మాట్లాడుతూ ప్రపంచంలో తెలుగు వారు ఎక్కడ ఉంటే టీడీపీ అక్కడ ఉంటుందని, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమము ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్ మరియు ఢిల్లీలో కూడా జరుగుతున్నాయి అంటే పార్టీ పట్ల ప్రజలు ఆకర్షితులు అవుతున్నారు అనేందుకు నిదర్శనమన్నారు.

ఆలపాటిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి : కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి: జరగబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి అత్యధిక మెజారిటీ తోటి గెలిపించాలని ఉమ్మడి గుంటూరు కృష్ణా జిల్లా ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా కోరారు. వెంకటేశ్వర గ్రాండ్ కళ్యాణ మండపంలో ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ ఆత్మీయ సమావేశం సోమవారం నిర్వహించారు. కార్యక్రమం లో పాల్గొన్నశాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ, ఎమ్మెల్సీ రామకృష్ణ, పరిశీలకులు వేములకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు. కన్నా లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు విద్యావంతులు, మేధావులు ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఆరు నెలల్లోనే అభివృద్ధి అంటే ఏంటో చూపించామన్నారు. ఇచ్చిన ప్రతి ఒక్క హామీ రామన్న రోజుల్లో అమలు చేస్తానన్నారు. ఆలపాటి మాట్లాడుతూ వ్యవస్థలన్ని కలుషితం చేసిన వ్యక్తి జగన్ అన్నారు. విద్యావంతులకు ఉద్యోగాలు లేకుండా చేశారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందన్నారు. కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్నా రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ మండల గ్రామ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డిపాజిట్లపై అత్యధిక వడ్డీ ఇస్తున్న 'కనకమహాలక్ష్మి'

విశాలాంధ్ర-మంగళగిరి: కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంక్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ కల్పిస్తున్న బ్యాంక్ అని కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కే రాంబాబు అన్నారు. సోమవారం మంగళగిరి బ్రాంచ్ కార్యాలయంలో ఏనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా కస్టమర్లతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బ్రాంచ్ మేనేజర్ జి మమత అధ్యక్షత వహించి మాట్లాడుతూ దేశంలో అన్ని ప్రాంతములకు డిడి సౌకర్యం ఉందని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో సీఈవో కే శ్యామ్ కిషోర్, రీజనల్ మేనేజర్ జే మురళి, బ్యాంక్ సిబ్బంది, బ్యాంక్ కస్టమర్లు పాల్గొన్నారు.

రచయితలు దేవరాజ్, కొత్తపల్లికి పురస్కారాలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రముఖ రచయిత త్రిపురనేని రామస్వామి రచించిన 'సూత పురాణం' పుస్తకం వందేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రముఖ రచయితలు దేవరాజ్ మహరాజ్, కొత్తపల్లి రవిబాబులకు జాతీయ పురస్కారాలు అందించబోతున్నట్లు త్రిపురనేని రామస్వామి సాహితీ సమితి అధ్యక్ష, కార్యదర్శులు బైరపనేని నరేష్, కార్యదర్శి ఆలోకం పెద్దబ్బాయిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పూర్తి వివరాలు ఈ నెల 29వ తేదీన జేకేసీ కళాశాల సమావేశ మందిరంలో తెలియపరుస్తామని వారు తెలియజేశారు. కార్యక్రమంలో సాహితీ సమితి గౌరవాధ్యక్షులు గద్దె మంగయ్య, రావెల సాంబశివ రావు, గడిపూడి వెంకటరాయుడు, చెరుకూరి సత్యనారాయణలు పాల్గొంటారన్నారు.

పీఆర్టీయూ వార్షిక క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పెదకూరపాడు : పెదకూరపాడు తహశీల్దార్ ఎం.డానియల్ పీఆర్టీయూ ఉపాధ్యాయుల సంఘం 'వార్షిక క్యాలెండర్'ను ఆవిష్కరించారు. డానియల్ మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయుల సంక్షేమం, క్షేమం కోసం ఎంతగానో శ్రమిస్తున్నామని తెలిపారు. సంఘాలు ఐక్యతతో ఉండి మరింత పోరాటాలు చేసి, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే దిశగా సంఘం ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఏకుల ప్రసాదరావు, టి.సత్యనారాయణ, శివ జయ ప్రకాష్, పీఆర్టీయూ మండల అధ్యక్షులు కాసు నాగభూషణ్ రెడ్డి, ఆపరేటర్ ఎలమంద, జూనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్, వీఆర్వోలు ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు కన్నా పరామర్శ

విశాలాంధ్ర-సత్తెనపల్లి: సత్తెనపల్లి పట్టణం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సత్తెనపల్లి పట్టణానికి చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు చరణ్, మరియు గోపీచంద్ లు ఆదివారం అమరావతి మేజర్ కాలవలో ఈతకు వెళ్లి మృతిచెందారు. మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పరామర్శించారు. వారికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అలుపెరుగని పోరాటాల చరిత్ర సీపీఐది: బూదాల

విశాలాంధ్ర-బొల్లాపల్లి : సీపీఐ శత వసంతాల ఆవిర్భావ దినోత్సవాల వేడుకలు మండల కేంద్రమైన బొల్లాపల్లి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ సీనియర్ నాయకులు షేక్ సైదా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనం తరం సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూ దాల శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు దేశంలో పేదలు, దళిత వర్గాలు, కర్షక, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన ఘనత సీపీఐకే చెందుతుందన్నారు. స్వతంత్ర పోరాట కాలం నుంచి నేటి వరకు పాలక వర్గాల ధమనకాండకు వ్యతిరేకంగా పోరాడుతూ అనేకమంది విప్లవ వీరులు ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర సీపీఐకు ఉందన్నారు. బూర్జువ పార్టీలు, మతతత్వ శక్తులు దేశాన్ని ఆర్థిక దోపిడీకి, సామాజిక విచ్చిన్నానికి పాల్పడుతున్న ప్రతి సందర్భంలో కమ్యూనిస్టు వీరులు పోరాడి ప్రజలకు బాసటగా ఉన్న సంఘటనలు ఎన్నో కమ్యూనిస్టులకు మాత్రమే వర్తిస్తాయని అన్నారు. ప్రజలు కమ్యూనిస్టుల పోరాటాలను అర్థం

చేసుకుంటూ ఎర్రజెండాకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము, బొల్లాపల్లి మండల సీపీఐ కార్యదర్శి పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు కొప్పరపు మల్లికార్జున, యోహాన్, అబ్దుల్, నాసరయ్య, యోగయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సాగర్ సిమెంట్స్ కాలనీలో భారీ చోరీ

విశాలాంధ్ర-దాచేపల్లి : గామాలపాడులోని సాగర్ సిమెంట్స్ కర్మాగారం కాలనీలో సోమవారం తెల్లవారుజామున భారీచోరీ జరిగింది. పరిశ్రమ సిబ్బంది వివరాలిలా ప్రకారం కర్మాగారం ఏజీఎంలు వీరప్రకాష్, శంకర్ నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు ఆదివారం సెలవు కావడంతో ఊరెళ్లారు. సోమవారం వచ్చి చూసుకోగానే రెండు ఇళ్లలో తలుపులు తీసి ఉన్నాయి. బీరువాలు పగులగొట్టి సామాగ్రి అంతా చిందరవందరగా పడేయడాన్ని గమనించారు. స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ సహా పోలీసు అధికారులు వెళ్ళి చోరీకి గురైన రెండు ఇళ్ళను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు సేకరించారు. వెండి, నగదు, బంగారు ఆభరణాలు కలిపి దాదాపు రూ.35 లక్షల మేరకు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయినట్లు బాధితులు చెబుతున్నారు. అయితే పోలీసులు నిర్ధారించాల్సి ఉంది. దీనిపై ఎస్ఐ పాపారావు మాట్లాడుతూ పోయిన వాటికి తగిన రశీదులు పొందుపర్చి ఫిర్యాదు చేస్తే విచారించి చర్యలు తీసుకుంటామని, కేసు నమోదు చేస్తామని తెలిపారు. గతంలో కూడా ఇదే కర్మాగారం కాలనీలో వరుసగా నాలుగైదు ఇళ్ళల్లో ఒకే రోజు దొంగతనాలు జరిగాయని, అదేవిధంగా పెదగార్లపాడులోని చెట్టినాడ్ సిమెంట్ కర్మాగారం కాలనీలో కూడా చోరీ చోటుచేసుకుంది.

తురకా కిషోర్ అరెస్ట్.. రిమాండ్ విధించిన కోర్టు

విశాలాంధ్ర-మాచర్ల: పలుకేసుల్లో నిందితుడుగా ఉన్న మాచర్ల మున్సిపల్ మాజీ చైర్మన్ తురకా కిషోర్ ను మాచర్ల పోలీసులు అరెస్ట్ చేసి సోమవారం కోర్టుకు హాజరు పెట్టారు. తురకా కిషోర్ కిషోర్ పై 2020లో అప్పటి ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, మాజీ ఎమ్మెల్యే బోండా ఉమా పై దాడి కేసులో నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే. కాగ 2024 ఎన్నికల అనంతరం ఇప్పటివరకు అజ్ఞాతంలో ఉన్న కిషోర్‌ను పోలీసులు హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకొని కోర్టు హాజరు పెట్టగా రిమాండ్ విధించినట్టు సిఐ పచ్చిపాల ప్రభాకర్ రావు తెలిపారు.

గామాలపాడులో క్షుద్ర పూజలు

విశాలాంధ్ర-దాచేపల్లి: గామాలపాడులోని ఓ సిమెంటు కర్మాగారానికి వెళ్ళే దారిలో సోమవారం క్షుద్ర పూజలు చేసిన ఆనవాళ్ళు కనిపించాయి. ముగ్గుతో మనిషిని పోలిన బొమ్మవేశారు. పసుపు కుంకుమ చల్లారు. నిమ్మకాయలు కోసి రోడ్డంతా వేశారు. దాంతో ఆ దారిన పొలాలకు వెళ్ళే రైతులు భయాందోళన వ్యక్తం చేశారు.

సోలార్ విద్యుత్‌పై ఎస్ఈ సమీక్ష

విశాలాంధ్ర-దాచేపల్లి: పల్నాడు జిల్లా ఎస్ఈ పత్తిపాటి విజయ్‌కుమార్ సోమవారం దాచేపల్లి వచ్చారు. స్థానిక విద్యుత్ కార్యాలయంలో సోలార్‌పై సమీక్షించారు. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను వినియోగదారులకు వివరించాలని కోరారు. ఈఈ సింగరయ్య, డీఈఈ తుమ్మల వీరేశ్వరరావు, ఏఈ లు భగవాన్, దండా నాగేశ్వరరావు, ఏఓ సందీప్ కుమార్, జేఏఓ ఆశీర్వాదం సిబ్బంది పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించారంటూ ఫిర్యాదు

విశాలాంధ్ర-తాడికొండ : కులం పేరుతో దూషించిన వ్యక్తులపై అట్రాసిటీ కేసు నమోదు చేసిన సంఘటన. తాడికొండ సీఐ కె..వాసు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని లాం గ్రామానికి చెందిన సబ్బా వెంకటేశ్వర్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఒక ఫ్లాట్ విషయంలో అదే గ్రామానికి చెందిన షేక్ దావెల్, షేక్ ఆదిల్ ఫ్లాట్ల వ్యాపారం నీకు ఎందుకు అంటూ కులం పేరుతో దూషించారు. ఈ నేపథ్యంలో గత నెల డిసెంబర్ 23న వెంకటేశ్వర్లు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దావెల్, ఆదిలపై అట్రాసిటీ కేసు నమోదు చేశారు. సోమవారం రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు.

50 ఏళ్లు నిండిన వ్యవసాయ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వ్యవసాయ కార్మికులకు పనులు లేక కుటుంబ పోషణ గడవటం చాలా కష్టంగా ఉందని, ప్రభుత్వం స్పందించి 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులకు పెన్షన్లు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం(బీకేఎంయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు కోరారు. ఈ మేరకు సంఘం జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వరరావు మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి హామీను అమలు చేసి వ్యవసాయ కార్మికుల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందించాలని కోరారు. సాగు భూమిలేని వారందరికీ రెండు ఎకరాల సాగు భూమి పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు తన్నీరు ప్రభుదాసు, ఉపాధ్యక్షుడు గుర్రంకొండ సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కుల దినోత్సవాన్ని ప్రభుత్వ అధికారులు నిర్వహించి ప్రజలకు అవగాహన పెంచాలని కోరుతూ ఫిరంగిపురం దళిత సామాజిక వర్గ ప్రతిని ధులు పిల్లి రాజు, జమ్మి సాల్మన్, చుక్కా సాగర్, భాగ్యరాజు, పిల్లి రవిప్రసాదు తదిత రులు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రశాంతికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హక్కులకు భంగం కలుగకుండా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. మండలంలో గ్రామీణ ప్రాంతాల్లో దళితులపై దాడులు, వివక్ష కొనసాగుతుందని గుర్తు చేశారు. గ్రామాల్లో దళిత, గిరిజనులు మరియు అన్ని సామాజిక వర్గాలతో కలిపి సమావేశాలు ఏర్పాటు చేసి చట్టాలపై అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

వైభవంగా ముగ్గురు రాజుల తిరునాళ్ల మహోత్సవం

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని పాటిబండ్ల గ్రామంలో మంగళవారం ముగ్గురు రాజుల తిరునాళ్ళ మహోత్సవం సిల్వర్ జూబ్లీ శత వార్షికోత్సవం గత మూడు రోజుల నుంచి 300 మంది ఫాదర్లు 250 మంది మత కన్యలు వివిధ దేశాల నుంచి వివిధ రాష్ట్రాల నుంచి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలో పూజలు నిర్వహించారు. ఆర్సీఎం పీఠాధిపతులు చిన్నబత్తిని బాలయ్య, డాక్టర్ గాలిబాలి, పాడిబండ్ల ఆర్సీఎం పీఠాధిపతులు చిన్నాబత్తిని హృదయ రాజు, సహాయ గురువులు నందిగామ సురేష్ పాల్గొని మాట్లాడుతూ పాటిబండ్ల గ్రామంలో శత వార్షికోత్సవం సిల్వర్ జూబ్లీ నిర్వహించుకోవడం శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ లావణ్య దంపతులు, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కొవ్వొత్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అతిమళ్ళ రమేష్, గల్లా బాబురావు, పాడిబండ్ల శివమ్మ, మద్దిరాల గంగాధరం, మక్కెన సాగర్, పెద్దలు ఏరువ బాల్రెడ్డి, చెవిరెడ్డి, పాడిబండ్ల రత్తయ్య, యోహాను, సుభాని తదితరులు పాల్గొన్నారు. అనంతరం డప్పువాయిద్యాలతో పాటిబండ్ల గ్రామంలో రథం తేరు ఊరేగించారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇళ్ళు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు కేటాయించాలని సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య కోరారు. సీపీఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సోమవారం తాడేపల్లి నులకపేట పంపు హౌస్ కాలనీలో పేదల నుండి సీపీఐ తాడేపల్లి ప్రాంత కార్యదర్శి కంచర్ల కాశయ్య, సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, అర్జీలు స్వీకరించారు. సీఎం చంద్రబాబు నాయుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పట్టణాల్లోని పేదలకు రెండు సెంట్లు, గ్రామాల్లోని పేదలకు మూడు సెంట్లు, ఇంటికి స్థలం కేటాయించి ఇళ్ళు తామే స్వయంగా నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు. పేదల అందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని, ఇంటి నిర్మాణ వ్యయం అన్ని విధాలుగా పెరిగిందని, పెరిగిన నిర్మాణ వ్యయానికి తగ్గట్లు, ఇచ్చిన హామీ మేరకు ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాడేపల్లి ప్రాంత సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సీపీఐ నాయకులు దొంత కోటేశ్వరరావు, షేక్ బాషా, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : సంక్రాంతి పండుగ రద్దీ పురస్కరించుకొని ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్ సర్వీస్‌లను నడపనున్నట్లు పిడుగురాళ్ల ఆర్టీసీ డీఎం బి.కోటేశ్వరనాయక్ తెలిపారు. బస్ సర్వసుల వివరాలను సోమవారం డీఎం వెల్లడించారు. డిపో నుంచి హైదరాబాద్-గుంటూరుకు వయా పిడుగురాళ్ల మీదుగా ప్రత్యేక బస్సులు నడుస్తాయన్నారు. ఈ నెల 10, 11వ తేదీలలో రోజుకు 4 ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లు తిరుగుతాయన్నారు. 12వ తేదీ 2 ప్రత్యేక సర్వీస్‌లను తిప్పేలా ఏర్పాటు చేశామని డీఎం తెలిపారు.

శానిటరీ డివిజన్‌ల వద్దే మస్టర్లు కొనసాగించాలి

-డిప్యూటీ మేయర్ కమిషనర్‌కు క్షమాపణ చెప్పాలి

-బందెల రవికుమార్, కోట మాల్యాద్రి డిమాండ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పారిశుద్ధ్య కార్మికులకు శానిటరీ డివిజన్‌ల వద్ద మచ్చర్లు కొనసాగించాలని, సచివాలయాల వద్ద వద్దని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బందెల రవికుమార్, కోట మాల్యాద్రిలు కోరారు. ఈ మేరకు గుంటూరు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బందెల రవికుమార్, కోట మాల్యాద్రిలు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని శానిటరీ డివిజన్‌ల వద్దే మచ్చర్ విధానాన్ని కొనసాగించాలన్నారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, అధికార యంత్రాంగాన్ని ఏకవచనంతో మాట్లాడిన డిప్యూటీ మేయర్ డైమండ్ బాబు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి కార్మికుల మద్దతు తెలియజేశారు. అదేవిధంగా మచ్చర్ అంశాన్ని కమిషన్‌కు వివరించారు. స్పందించిన కమిషనర్ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష, కార్యదర్శులు రావుల అంజిబాబు, ఆకిటి అరుణ్ కుమార్, యూనియన్ గౌరవ సలహాదారు చిన్నపోతుల వెంకట్రావు, సహాయ కార్యదర్శి బట్టు సద్గుణరావు, కోటి వీరాంజనేయులు, గాంధీ పార్క్ యూనియన్ అధ్యక్షులు ఎలీషా రావు, కొండ్రు మేరీ, కమలమ్మ, విమలమ్మ, గురుమూర్తి, మరియమ్మ, సామ్రాజ్యం, అన్నమ్మ పాల్గొన్నారు.

ఆలపాటికి మద్దతు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం మద్దతు ఇస్తున్నట్లు తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు మన్నం శ్రీనివాస్, శ్రీరామ్‌శెట్టి వెంకటేశ్వర్లు, కార్యదర్శులు ఎన్వీ జగదీష్ కుమార్, తెలిపారు.

CHANGE OF NAME

I, Buchireddy Subbayamma, W/o. Mr. Busireddy Malleswara Reddy, R/o.5-52-2A, 6/14 Brodipet, Guntur-522 002 have Changed my Name to Busireddy Subbayamma, W/o. Mr.B.Malleswara Reddy. By Busireddy Subbayamma.

CHANGE OF NAME

I, **SHAIK SONIYA** (Old Name), W/o. **Shaik Musavir**, Resident of Door No: 19-7-479, Sangadigunta 3rd Lane, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my name from **SHAIK SONIYA** to **SHAIK ARSHIYA FATHIMA** (New Name). Hereafter my name is known as **SHAIK ARSHIYA FATHIMA** (New Name).

సాగు, తాగునీటి సమస్య పరిష్కరించండి

విశాలాంధ్ర-బొల్లాపల్లి : మండలంలోని కండ్రిక, గుట్లపల్లి తదితర చుట్టుప్రక్కల గ్రామ ప్రజల సాగునీరు, తాగునీటి సమస్యలను పరిష్కరించాలని సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బొల్లాపల్లి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కండ్రిక, గుట్లపల్లి గ్రామాల ప్రక్కనే సాగర్ కాలువ ప్రవహిస్తున్నప్పటికీ గ్రామాల ప్రజలకు దానివల్ల ఏమాత్రం ప్రయోజనం లేకుండా పోతుందని దీనితో ఆ ప్రాంత ప్రజలు నీటి వసతులు లేక ఇసురోమంటూ బ్రతుకు సాగదీయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామం గుండా ప్రవహిస్తున్న సాగర్ కాలువపైన అనేక గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సాగు, తాగునీరు అందిస్తూ ప్రయోజనం కల్పిస్తున్నప్పటికీ పక్కనే ఉన్న తమ గ్రామాలకు మాత్రం చుక్క నీటి లభ్యత లేకుండా పోయిందని తీవ్ర ఆవేదన వెలిబుచ్చుతున్నట్లు ఆయన తెలిపారు. అనేకసార్లు గత ప్రభుత్వాలకు ఈ విషయంపై మొరపెట్టుకున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని అన్నారు. నీరు అందక గ్రామీణ ప్రాంత ప్రజలు వలస వెళ్లే పరిస్థితి దాపురిస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి సాగర్ కాలువ నుంచి ఆ చుట్టుపక్కల గ్రామాలకు తాగునీటి, సాగునీటి వసతి కల్పిస్తే గ్రామీణ ప్రాంతాలు సస్యశ్యామలంగా మారుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము, బొల్లాపల్లి మండల సీపీఐ కార్యదర్శి పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, యోహాన్, మల్లికార్జునరావు, అబ్దుల్, యోగయ్య, నాసరయ్య, భాస్కర్, సైదా తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌పి కూగాయల మార్కెట్లో వసతులు కల్పిస్తాం : కమిషనర్

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక కూరగాయల మార్కెట్ల స్థితిగతులపై, సౌకర్యాల కల్పన మీద దృష్టి సారించాలని కమిషనర్ సుభాష్ చంద్రబోస్ సోమవారం స్థానిక ఎన్ఎస్‌పి కూరగాయల మార్కెట్‌ను సందర్శించి మార్కెట్ అసోసియేషన్ సభ్యులతో చర్చించారు. పారిశుధ్యం, అభివృద్ధి, మార్కెట్-నిర్దిష్ట ఆందోళనల చుట్టూ కేంద్రీకృతమైన పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ కమిటీ సభ్యులతో మాట్లాడుతూ మార్కెట్‌లో పరిశుభ్రతను కాపాడుకోవడం, విక్రేతలు, కస్టమర్‌లు ఇద్దరికీ ఆహ్లాదకరమైన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించుకోవాలని అన్నారు. చీఫ్ విప్ జివి ఆంజనేయులు పట్టణాభివృద్ధి ప్రణాళికలో భాగంగా ఎన్ఎస్‌పి మార్కెట్ అభివృద్ధి పనులకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం మార్కెట్-నిర్దిష్టతలో వ్యర్థాల నిర్వహణ, పార్కింగ్ మరియు విక్రేత సౌకర్యాల వంటి సమస్యలను పరిష్కరించుకొనేలా చర్యలు చేపట్టేందుకు మార్కెట్ అసోసియేషన్ సభ్యులు సహకరించాలని కోరారు. అనంతరం మార్కెట్ అసోసియేషన్ సభ్యులు సమస్యలపై చర్చించి వ్యాపారస్తులు, వినియోగదారు స్నేహపూర్వక మార్కెట్ పర్యావరణ వ్యవస్థను ఏర్పరచుకోవాలని కమీషనర్ సూచించారు.

నేడు ఆర్చి ప్రారంభం

విశాలాంధ్ర-రెంటచింతల : స్థానిక పోలీస్ స్టేషన్ రోడ్‌లోని ముఖద్వారం పునఃనిర్మాణం కార్యక్రమం సందర్భంగా సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీడీపీ నేతలు మాట్లాడారు. వైసీపీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఏడాదీ విధ్వంసాలే అన్నట్లుగా అరాచక పాలన సాగిందని వ్యాఖ్యానించారు. ముఖద్వారం పునఃర్నిర్మాణం ప్రారంభోత్సవానికి ఈ నెల 7 తేదీన ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి రానున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో టీడీపీ మండల కన్వీనర్ చపారపు అబ్బిరెడ్డి, మాజీ ఎంపీపీ సుమంత్ రెడ్డి, మాజీ పీహెచ్సీ చైర్మన్ బోడపాటి రామకృష్ణ, టౌన్ అధ్యక్షుడు మూలి రాజారెడ్డి, రవికిరణ్ రెడ్డి, ఇన్నారెడ్డి, శౌరెడ్డి, పాపిరెడ్డి, జోజిరెడ్డి, రాయపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ లెక్చరర్స్ సమస్యలు పట్టించుకోరా...

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇండిపెండెంట్ అభ్యర్థి లగడపాటి వేణుగోపాల్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రైవేట్ లెక్చరర్స్ జీవితాలు అభద్రతా భావంతో అగమ్యగోచరంగా ఉన్నా యని, వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కృష్ణా-గుంటూరు పట్టబద్రుల ఎమ్మెల్సీ ఇండి పెండెంట్ అభ్యర్థి లగడపాటి వేణుగోపాల్ అన్నారు. స్థానిక విశ్వ బ్రాహ్మణ కల్యాణ మండపంలో జరిగిన ప్రైవేట్ లెక్చరర్స్, అవుట్సోర్సింగ్ లెక్చరర్స్, గెస్ట్ లెక్చరర్స్ సమస్యలు పరిష్కార వేదిక అనే అంశంపై జరిగిన చర్చా వేదికలో పలువురు సీనియర్ ఫ్యాకల్టీ లెక్చరర్స్ పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు. అధ్యాపకుల సమస్యలపై గతంలో శాసన మండల సభ్యులకు, ప్రభుత్వమునకు విన్నవించుకున్నా కానీ పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం నాయకులు మహేష్ బాబు, రమణమూర్తి, రవికుమార్, అనిల్ కుమార్, వీరమన్యం తదితరులు పాల్గొన్నారు.

గుణశ్రీకి ఐఐటిలో సీటు



విశాలాంధ్ర-తెనాలి : నెహ్రూ నికేతన్‌లో విద్యాభ్యాసం చేసి ఐఐటీ చెన్నైలో సీటు సాధించిన కామినేని గుణశ్రీని సోమవారం బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్‌లో మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వి దాసరి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గుణశ్రీ మాట్లాడుతూ ఇష్టంతో చేస్తే ఏ పనీ కష్టం కాదన్నారు. నెహ్రూనికేతన్ ఎండీ మురళీకాంత్ వి దాసరి మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికిలోను కాకుండా వారి వయస్సుకు తగిన సిలబస్‌ను మాత్రమే బోధిస్తూ, సాధారణ విద్యార్థులు సైతం అసాధారణ ఫలితాలతో పోటీ పరీక్షలను ఎదుర్కొని జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకునేలా నెహ్రూనికేతన్ కృషిచేస్తుందని, అందుకు నిదర్శనం గుణశ్రీ అని మురళీకాంత్ అన్నారు. అనంతరం గుణశ్రీతో పాటు ఆమె తల్లిదండ్రులు రాజ్యలక్ష్మి, శేఖర్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలబాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేటి నుంచి విద్యుత్ రేట్లపై బహిరంగ విచారణ

విశాలాంధ్ర-దాచేపల్లి: రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను నిర్ణయించిన విద్యుత్ రేట్ల గురించి బహిరంగ విచారణ చేస్తున్నట్లు మాచర్ల ఈఈ నూతలపాటి సింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7, 8 న విజయవాడ, 10న కర్నూలు లో ఎవరైనా అభ్యంతరాలను తెలుపుకునే అవకాశం ఉందని చెప్పారు. దీని కోసం ఎస్ఈ కార్యాలయం, మాచర్ల ఈఈ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తమ అభ్యంతరాలను తెలియజేయాలని కోరారు. ప్రకటించిన తేదీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. అయితే దీని కోసం ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

అస్తవ్యస్త ఆహార, జీవన శైలే మూత్రపిండాలు దెబ్బతినటానికి కారణాలు

-ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ కిలారి సునీల్ కుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మధుమేహం, అధిక రక్తపోటు, అస్తవ్యస్త ఆహార, జీవన శైలులే మూత్రపిండాలు దెబ్బతినటానికి కారణాలని ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ కిలారి సునీల్ కుమార్ అన్నారు. సైలెంట్ కిల్లర్‌గా పేరొందిన ఈ కిడ్నీ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరోగ్య సభలలో భాగంగా స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'కిడ్నీ వ్యాధులపై ఆరోగ్య సభ బొమ్ము ఉమా మహేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడుతూ చాపకింద నీరులా..నిశ్శబ్దంగా, రహస్యంగా జబ్బుపడే తత్వం మూత్రపిండాలకుందని, ఈ నేపథ్యంలో ముందస్తు పరీక్షలతో వాటి పని తీరుపై ఓ కన్నేసి ఉంచాలన్నారు. మూత్రపిండాల వ్యాధులు ప్రారంభ దశలో బయటపడవని, మూడో దశ నుంచి కొన్ని లక్షణాలు బయటపడతాయన్నారు. మూత్రంలో నురగ, అధిక రక్తపోటు, వాపు మీద వేలితో ఒత్తి చూస్తే గుంటపడటం, కాళ్ళు కళ్ళ దిగువున వాపు కనిపించటం లాంటి లక్షణాలు కనిపిస్తే మూత్రపిండాల వ్యాధి బాగా పెరిగినట్లు భావించాల్సి ఉంటుందన్నారు. జీవితాంతం డయాలసిస్‌పై ఆధారపడటం కంటే మూత్రపిండాల మార్పిడితో శాశ్వత పరిష్కారాన్ని ఎంచుకోవటం ఉత్తమమని, ఉప్పు తగ్గించటం, మూత్రంలో ప్రొటీన్ నష్టాన్ని తొలి దశలోనే గుర్తించి మందులు వాడుకోవటం, మధుమేహం, అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవటం, రెడ్‌మీట్‌ను మానివేయటం, శరీరాన్ని అదుపులో ఉంచుకోవటం ద్వారా కిడ్నీ వ్యాధులు దరిచేరకుండా చూసుకోవచ్చని డాక్టర్ సునీల్ కుమార్ వెల్లడించారు. ఈ ఆరోగ్య సభలో టీవీ సాయిరాం, ఎం.తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి బండ్‌ను హైదరాబాద్ ట్యాంక్‌లా అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గోదావరి బండ్ ను హైదరాబాద్ ట్యాంక్ బండ్ మాదిరిగా అభివృద్ధి చేయాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ) వ్యవ స్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గ్రేటర్ రాజమండ్రి భవిష్యత్‌ను పరిగణలోకి తీసుకుని మధురపూడి విమానాశ్రయానికి 'నేతాజీ విమానాశ్రయం'గా నామకరణం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాజమండ్రి నడిబొడ్డులో ఉన్న గోదావరి రైల్వే స్టేషన్ నేడు స్మశానాన్ని తలపిస్తుందని, రైల్వేస్టేషన్ ప్రాంగణం గంజాయి మత్తు బాబులతోను, చిల్లర వ్యభిచారంతోను, రాత్రి నేరగాళ్ళతోను భయాందోళన కలిగిస్తుందన్నారు.

సామాజిక సేవలో భాగస్వాములవ్వాలి : లేళ్ల అప్పిరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దశాబ్దాల క్రితమే మహోన్నత సేవా దృక్పథంతో మదర్‌థెరిస్సా స్థాపించిన నిర్మల్ హృదయ్‌లో ఆశ్రయం పొందుతున్న అభాగ్యులకు స్ఫూర్తి ఫౌండేషన్ రూపంలో సాయం చేసే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఎమ్మెల్సీ, స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం బ్రాడీపేటలోని నిర్మల్ హృదయ్‌లోని వృద్ధులకు ఆయన దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ గురజాడ అప్పారావు చెప్పినట్లు ప్రతి ఒక్కరూ సొంత లాభం కొంత మానుకుని పొరుగువారి సంక్షేమానికి సాయపడినప్పుడే సమాజంలో పేదరికం సమసిపోయి అన్నార్తులు, అనాథలు ఉండని నవ యుగం ఆరంభమౌతుందన్నారు. ఆ దిశగా సామాజిక సేవా కార్యక్రమాలను విరివిగా చేపట్టడంలో అంతా భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బందా రవీంద్రనాథ్, కార్పొరేటర్లు ఆచారి, అచ్చాల వెంకటరెడ్డి, పడాల సుబ్బారెడ్డి, బత్తుల దేవానంద్, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, పార్టీ నేతలు మేడా సాంబశివరావు, గోళ్ళ శివశంకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్టిఐ అధ్యక్షుడిగా బాషా



విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్ర ఆర్టీఐ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా షేక్ మహ్మద్ బాషాని నియమిస్తూ ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మదిరే రంగా సాయిరెడ్డి ఉత్తర్వులను అందజేశారు. ఆదివారం గుంటూరులో జరిగిన ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు మధిరె రంగసాయిరెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలోని 8 విభాగాల్లో రాష్ట్ర అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను నియ మించారు. ఈ సందర్భంగా ఆర్.టి.ఐ విభాగానికి సంబంధించి షేక్ మహ్మద్ బాషాని నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఆయా శాఖలకు సంబంధించి కార్యవర్గ సభ్యులను నియమించి పత్రాలను అందజేశారు. వీరి పదవి కాలం రెండేళ్లు ఉంటుందని తెలిపారు. కార్యవర్గ కమిటీ సభ్యులకు, నియోజకవర్గ సభ్యులకు నియామక ఉత్తర్వులను ఆయన సభాముఖంగా అందజేశారు.

అరాచకాన్ని సృష్టించిన వారిపై చర్యలు : ఎమ్మెల్యే జూలకంటి

విశాలాంధ్ర-కారంపూడి: మాచర్ల నియోజకవర్గంలో అరాచకాన్ని సృష్టించిన వారిపై చర్యలు తప్పవని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం ఆర్అండ్‌బి బంగ్లాలో ఆయన మాట్లాడుతు ఎన్నికలకు ముందు, ఎన్నికల రోజు, ఎన్నికల తరువాత మాచర్ల నియోజకవర్గంలో అరాచకం సృష్టించిన వారిని వదిలేది లేదన్నారు. వారిని చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటిస్తుంటే సోషల్‌మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్నారని వారిపై ప్రభుత్వం కఠినంగా వ్యవహారిస్తుందని ఆయన హెచ్చరించారు. నియోజకవర్గంలో అరాచక శక్తులను అడ్డుపెట్టుకొని పిన్నెల్లి సోదరులు సృష్టించిన విధ్వంసాన్ని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి వారి ఆస్తులను రాయించుకున్న అరాచకాలను బయటకు తీసి వారిని శిక్షిస్తామన్నారు. ప్రజాస్వామ్యాన్ని, చట్టాలను గౌరవించనివారు నియోజకవర్గాన్ని వదిలివెళ్లాలని వైసిపి శ్రేణులను హెచ్చరించారు. ఒప్పిచర్లకి చెందిన చిరుమామిళ్ల శ్రీకాంత్ అనే వ్యక్తి పార్టి పేరు చెప్పుకోని ప్రజలను మోసం చేస్తున్నాడని, అతను టిడిపి పార్టీకి చెంది నవాడు కాదని అతనిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో పంగులూరి పుల్లయ్య, షేక్ నన్నేసా, జి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

లయన్స్ ఆధ్వర్యంలో అన్నసమారాధన

విశాలాంధ్ర-విస్సన్న పేట టౌన్: లయన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జయంతి కార్యక్రమాన్ని స్థానిక లయన్స్‌క్లబ్ భవనంలో సోమవారం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పెద్దఎత్తున అన్నసమారాధన నిర్వహించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డా.వీర్ల కిరణ్, ఎస్.జాన్‌బైటస్, సభ్యులు పెనుగొండ పుల్లారావు, దాతలు కుక్కడపు ప్రసాదరావు, గంధం సత్యశ్రీ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన రహదారి అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-కూచి పూడి: మొవ్వ మండలంలోని కోసూరు గ్రామంలో భీమనది ఛానల్ కాలువ గట్టు నుంచి రుద్ర భూమికి వెళ్లే రహదారిని అభివృద్ధి పరిచి గ్రామస్తుల ఇబ్బందులు తొలగించాలని పంచాయతీ కార్యదర్శి ఎం.ఎన్.ఎస్.మూర్తికి గ్రామస్తులు సోమ వారం వినతిపత్రం అందజేశారు. మీకోసం కార్యక్రమంలో భాగంగా పెనుమాక కామేశ్వరరావు, కొడాలి శ్రీనివాసరావు, కుంపటి విజయభాస్కర్, ఆవుల వీరయ్య, ఎస్.శివకొండలు, కొల్లూరు నాగరాజు, బుర్రె రంజిత, ఎం.రమేష్, కే శివ భాను, కే ఉమా భవాని తదితరు లున్నారు. ఆ రహదారి పూర్తిగా శిథిలమై చుట్టూ ముళ్ళ కంచెలతో నిండి ఉందని వర్షాకాలంలో పలు ఇబ్బం దులు పడుతున్నామని పేర్కొంటూ అధికారులు స్పందించి వెంటనే రహదారి అభివృద్ధి పరచాలని వారు కోరారు

పరిష్కార వేదికకు ఒక దరఖాస్తు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండల తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమస్యల పరిష్కార వేదిక (మీకోసం)లో ఒక దరఖాస్తు అందినట్లు తహశీల్దార్ కే మస్తాన్ తెలిపారు. కూచిపూడి కిచెందినపెళ్లూరి శారద నివేశనస్థలం కోసం దరఖాస్తు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జే విమాదేవి, ఏవో కే శివప్రసాద్,ఈ.ఓ.పి.ఆర్.డి. ఎంఎస్ కే పరమాత్మ, కూచిపూడి ఎస్సై ఎం.సుబ్రహ్మణ్యం, ఆర్ఐ ఏ విజయదుర్గ తదితరులు పాల్గొన్నారు.

చోరగుడి రెవెన్యూ సభలో తొమ్మిది అర్జీలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: చోరగుడిలో జరిగిన రెవెన్యూ గ్రామ సభలో తొమ్మిది అర్జీలు వచ్చాయని తహశీల్దార్ నవీన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కందిమళ్ళ పూర్ణ కుమారి, కార్యదర్శి రమణ డిటి ఏసుపాదం సర్వేయర్, వీఆర్వో, గ్రామస్తులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.3.63 లక్షలు

విశాలాంధ్ర - ఘంటసాల: మండల పరిధిలోని శ్రీకాకుళంలో వేంచేసి ఉన్న శ్రీకాకుళేశ్వర స్వామి (ఆంధ్రమహావిష్ణు) దేవాలయం హుండీ సోమవారం లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి చెన్నకేశవరావు మాట్లాడుతూ మచిలీపట్నం దేవాలయ శాఖ తనిఖీ పర్యవేక్షణలో ఆలయ కార్య నిర్వహణ అధికారి సమక్షంలో 15 నెలలకు గాను శ్రీకాకుళేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ.3,63,314 వచ్చాయన్నారు.

చిన్నారుల తొలిదశ విద్య అంగన్వాడీ కేంద్రంలోనే: సర్పంచ్

విశాలాంధ్ర-బంటుమిల్లి : చిన్నారుల తొలిదశ విద్య అంగన్వాడి కేంద్రలలో క్రమశిక్షణతో ప్రారంభమౌతుందని ములపర్రు సర్పంచ్ బొడ్డు మంగమ్మ అన్నారు. గ్రామ హరిజనవాడలో ఉన్న కేంద్రంలో సోమవారం పూర్వ బాల్య ఆరంభ దశ (ఇసిసిఇ) కార్యక్రమాన్ని అంగన్వాడి కార్యకర్తల అధ్వర్యంలో నిర్వహించారు. ఈ నెల చిన్నారులు నేర్చుకున్న విద్య పరిజ్ఞానాన్ని ముఖ్య అతిథులైనా సర్పంచ్ బొడ్డు మంగమ్మ, మండల ఉపాధ్య క్షులు ఒడిమే చిన్నరిబాబు, మహిళా పోలీస్ ఏ.ఉమాదేవి, గ్రామ ప్రముఖులు, చిన్నారుల తల్లిదండ్రుల సమక్షంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రలలో చిన్నారులు నెల రోజుల పాటు అభ్యసించిన విద్యను ఆట పాటలు ప్రతినెల గ్రామ ప్రముఖులు, తల్లిదండ్రుల సమక్షంలో చెప్పించడం మంచి పరిణామమన్నారు. చిన్నారుల విద్యాభ్యాసం అంగన్వాడి కేంద్రాలలో క్రమశిక్షణతో, నాణ్యమైన విద్యతో ప్రారంభమై వారి ఉజ్వల భవిష్యత్తు ఉన్నత శిఖరాలను తాకుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారాన్ని ప్రభుత్వం క్రమం తప్పకుండా అందిస్తుందని అన్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపించి వారి బంగారు భవిష్యత్తుకు బాసటగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు మెంబర్లు, అంగన్వాడీ కార్యకర్తలు బి.విజయలక్ష్మీ, ఎన్.హేమలత, ఎం.నాగరాణి, బి.భవాని గ్రామ పరిధిలోని గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

స్టేడియంలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - గుడ వాడ : ఈ నెల 9,10 తేదిలలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ అధ్వర్యంలో సంక్రాతి సంబరాలు నిర్వహిస్తునట్లు స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, సంయుక్తా కార్యదర్శి కిలారపు రంగప్రసాద్‌లు తెలిపారు. సోమవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 9, 10వ తేదిలలో క్రీడలతో పాటు సంస్కృతి సాంప్రదాయాలను పెంపొందించాలనే ఉద్దేశంతో ముగ్గుల పోటీల నుండి గంగిరెద్దుల ప్రదర్శన, వంటల పోటీలు, కబ్బడీ, స్లో సైక్లింగ్, కర్రసాము ప్రదర్శనలతో వివిధ పోటీలు నిర్వహిస్తునట్లు తెలిపారు. పోటిలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేస్తారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలని పిలుపునిచ్చారు.

జూదం నిర్వహణ చట్టరీత్య నేరం

విశాలాంధ్ర-పెన మలూరు: ప్రభుత్వ ఆదేశానుసారం కోడి పందాలు, జూదం నిర్వాహణ చట్టరీత్య నేరం అని తహశీల్దార్ గోపాలకృష్ణ అన్నారు. సోమవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారుల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం "సంక్రాంతి పండుగ" సందర్భంగా జరుగు "కోడి పందేలు, జూదము నిర్వహణ మొదలైన వాటి పై నిషేధం విధించిందన్నారు. ఈ విషయమై గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేశామని వీటిపై తగు చర్యలు చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమములో ఎంఆర్వో కె.గోపాలకృష్ణ, ఎండిఓ ప్రణవి, సిఐ వెంకట రమణ, ఈఓఆర్డి బి. శ్రీనివాసరావు, తాడిగడప పురపాలక సంఘ సహాయ కమీషనర్ కిరణ్, ఉప తహశీల్దారు భవానీ, పశు సంవర్ధక అధికారి మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెలనూ అభివృద్ధి చేయాలి: చలసాని

విశాలాంధ్ర-పెదపారుపూడి: పల్లెలను పట్టణాలతో సమానంగా అభి వృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి సోమవారం అన్నారు. మండలంలోని వెంట్రప్రగడ టిడిపి కార్యాలయంలో మండల కార్యకర్తల సమావేశం ఆ పార్టీ సీనియర్ నేత సూరపనేని వెంకట సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు ను ఉదృతం చేయాలని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులకు ఆయన సూచన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాజీ సభ్యులు చిలక ఆంజనేయులు, చప్పిడి కిషోర్, మండల, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ ఆహారమే ఆరోగ్యానికి మేలు

విశాలాంధ్ర - ఘంట శాల: గోగినేనిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "కిశోరి వికాసం" కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు మాట్లాడుతూ సంపూర్ణ మైన ఆహారమే ఆరోగ్యానికి మేలన్నారు. ఏఎన్ఎం జె.శ్రీ వాణి మాట్లాడుతూ బాల బాలికలకు లింగ వివక్షత, నాణ్యమైన విద్య, వ్యక్తిగత రుతుస్రావ పరిశుభ్రత, లైంగిక వేధింపుల నుండి రక్షణ, మానవ అక్రమ రవాణా, ఆత్మ రక్షణ, నైపుణ్యం, ఉపాధి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎమ్.ఎల్.హెచ్.పీ టి.కళ్యాణి, చినకళ్ళేపల్లి ఏఎన్ఎం బి.కుసుమకుమారి, జి.ఎం.ఎస్.కె వి.స్వాతి, చిన కళ్ళేపల్లి అంగన్వాడీ కార్యకర్త సిహెచ్.సునీత, గోగినేనిపాలెం అంగన్వాడీ కార్యకర్త ఎం.సునీత పాపవినాశనం కార్యకర్త ఎం.వెంకటరమణ, పాఠశాల ఉపాధ్యాయినిలు డి.ఎల్.వి.బిజిలిరాణి, పి.నాగమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - గుడివాడ : ఇచ్చిన మాట ప్రకారం నెహ్రూచౌక్, కొతిబొమ్మ సెంటర్లలో డా॥బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు వెంటనే ఏర్పాటు చేయాలని దళిత ఐక్య సంఘాల నాయకులు పొంగులేటి జయరాజు, దారం కరుణాకార్, వాసుపల్లి రాంప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్‌డివో కార్యాలయం వద్ద నిరసన తెలిపి ఆర్‌డివో బాలసుబ్రహ్మణ్యంకు విన్నతి ప్రతాన్ని అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడలో నడ్డిబొడ్డులో కోతిబొమ్మ సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహాని నూతన ఫ్లేవర్ బిడ్జి నిర్మాణంలో అడ్డురావడంతో తొలగిస్తామన్నారు. దానికి అన్ని దళిత సంఘాలు ఒప్పుకోవడం జరిగిందని అయితే ఫ్లేవర్ బిడ్జి మొదటిలోనే తిరిగి ఏర్పాటు చేయాలని కోరాడం, నెహ్రూచౌక్‌లో కూటమి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం వాటిని వెంటనే ఏర్పాటుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కోటి రామచంద్రరావు(చిన్న), చింత నాని, చప్పిడి జోషి, నీరుడు సురేష్, అశోక్, శేఖర్, చంద్రశేఖర్, తంటేపూడి అనిల్, రామకృష్ణ, రాజేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునఃనిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర - గూడూరు : కృష్ణా జిల్లా, గూడూరు మండలం, కప్పలదొడ్డి గ్రామంలో అందే వారి వీధిలో పురాతనమైన సీతారాముల ఆలయ పునఃనిర్మాణం కార్యక్రమంలో భాగంగా పేరిశెట్టి గోపీకృష్ణ- యశోద గోపీకృష్ణ దంపతుల తనయుడు పేరిశెట్టి మణికంఠ గోపీకృష్ణ రూ.లక్షా ఎనిమిది వేలు చెక్కు రూపంలో గోపీకృష్ణ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పేరిశెట్టి మధుసూదనరావు, కుర్మా వెంకటేశ్వరరావు, కట్టా కోటేశ్వరరావు, పేరిశెట్టి నాగరవి, మేడక కోటనాగేంద్రం ద్వారా ఆలయ కమిటీ సభ్యులు అందే వెంకయ్య నాయుడుకు అందజేశారు. ఆలయపునఃనిర్మాణానికి సహకరించిన ట్రస్టు వారికి ఆలయ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ఆలయ పునఃనిర్మాణ కమిటీ సభ్యులు, పేరిశెట్టి మధుసూదనరావు, కుర్మా వెంకటేశ్వరరావు, కట్టా కోటేశ్వరరావు, పేరిశెట్టి నాగరవి, మేడక కోటనాగేంద్రం, గ్రామస్తులు పాల్గొన్నారు.

గురువిందగుంటలో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-పెదపారుపూడి: మండలంలోని గురువిందగుంట గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సు రీ సర్వే డిటీ సుందరరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పొలం స్థలం భూమి తదితర సమస్యలు పరిష్కారం కొరకు అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులతో పరిష్కరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మండల సర్వేయర్ రాంబాబు, వీఆర్వో దానియల్, గ్రామ సర్వేయర్ కీర్తి తదితరులు పాల్గొన్నారు.

పైడమ్మ తల్లి ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర-పెడన : పట్టణంలో పైడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల ముగింపు అనంతరం నిర్వహించు భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ప్రారంభించారు. కృష్ణా జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని ఆలయ కార్యనిర్వాహణ అధికారి తిక్కిశెట్టి వీర వెంకట మోహన్ రావు తెలిపారు. మొత్తం 8 కౌంటర్లు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్నదాన కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు

ఆక్రమిత వక్ఫ్ భూములను సర్వే చేయాలి

విశాలాంధ్ర-పమిడిముక్కల: ఫత్తేలంకలోని రైతుల ఆక్రమ ణలో ఉన్న వక్ఫ్ భూములు సర్వే చేయాలని ఉయ్యూరు ఆర్డిఓ, పమిడిముక్కల తహశీల్దార్‌ని హైకోర్టు ఆదేశించిందని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గతంలో సదరు గ్రామంలో ముస్లిం ఇనాం భూములు ఎ.32.69 లు రైతులు ఆక్రమణలో ఉందని సదరు ఈనాం భూములను వక్ఫ్ బోర్డుకి అప్ప చెప్పాలని లోకాయుక్త కి ఫిర్యాదు చేయగా, సదరు భూములు స్వాధీనం లో రైతులు హైకోర్టు ని ఆశ్రయించగా వారు ఉయ్యూరు ఆర్డిఓ, పమిడిముక్కల తహశీల్దార్ సంయుక్తగా సర్వే చేయాలని ఆదేశించిందని ఆ ఆదేశాలు మేరకు ఆక్రమణలో ఉన్న రైతులకు నోటీసు జారీ చేసి ఆర్డీవో, జిల్లా వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్, ల్యాండ్ రికార్డు అసిస్టెంట్ డైరెక్టర్ లు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలని మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాలాజీ కి జంపాన వినతిపత్రం సమర్పించామని తెలిపారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం: అర్హులైన ప్రతి పేదవానికి పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం స్థానిక నారాయణపురంలో ఇంటింటికి తిరిగి అర్హులైన వారికి ఇళ్లస్థలాలు అర్జీలు రాయించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి లింగం ఫిలిప్ సహాయ కార్యదర్శి ఒడుగు చైతన్య కుమార్, మహిళా సమాఖ్య నాయకురాలు ఒడుగు రత్నకుమారి, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు తాడిపర్తి రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులకు మెటీరియల్ అందజేత

విశాలాంధ్ర - ఘంటసాల: గోగినేనిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10 విద్యార్థిని విద్యార్థులకు గణితశాస్త్రం(లెక్కలు) స్టడీ మెటీరియల్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు చేతుల మీదుగా అందజేశారు. పాఠశాలలో పనిచేస్తున్న గణిత శాస్త్ర ఉపాధ్యాయురాలు డి.ఎల్.వి.బిజిలిరాణి తన సొంత ఖర్చులతో స్టడీ మెటీరియల్ తయారు చేయించి ప్రింటు తీసి, ఒక బైండింగ్ చేసిన బుక్ రూపంలో పిల్లలందరికీ ఉచితంగా పంపిణీ చేశారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ఈ స్టడీ మెటీరియల్ ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకొని వంద శాతం ఉత్తీర్ణత , సాధించాలన్నారు. మెరిట్ విద్యార్థులతోపాటు చదువులో వెనుకబడిన విద్యార్థులకు కూడా ఈ స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందనన్నారు. స్టడీ మెటీరియల్ ఉచితంగా అందించిన పాఠశాల గణితశాస్త్ర ప్రధానోపాధ్యాయురాలు డి.ఎల్.వి. బిజిలిరాణిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితర విద్య కుటుంబం అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడలో సావి గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రారంభం

విజయవాడ-లబ్బీపేట : 90 సంవత్సరాల అపరిమిత నైపుణ్యాన్ని ప్రాతిపదికగా తీసుకొని, సావి గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను విజయ వాడ బందర్ రోడ్ లో ప్రారం భించారు. సావి వద్ద, లగ్జరీ మరియు వ్యక్తిగతీకరణ కలు స్థాయి. మేము కేవలం ఆభరణాలు మాత్రమే కాకుండా, సొగసును మరియు వ్యక్తిగతతను ప్రతిబింబించే అనుభూతిని అందిస్తున్నాము. ప్రత్యేక ఆభరణాల తయారీ నుండి వారసత్వ ఆభరణాల పునరుద్ధరణ వరకు, మా సేవలు ప్రతి అవసరాన్ని తీర్చగలవన్నారు. వధు వరుల కోసం ప్రత్యేక డిజైన్స్ ఉన్నాయన్నారు.ఇప్పటివరకు వధువులకోసం ఎక్కువ డిజైన్స్ ఉండేవని మా షోరూంలో పెళ్ళి కొడుకులకు కూడ ప్రత్యేక అభరణాల ఉన్నాయని తెలిపారు. ఎక్కడ లేని విధంగా వధువరులు పెళ్ళి దుస్తులతో అభరణాలు అలంకరించుకొని మ్యాచ్ అవుతాయా లేదా అని చూసుకునేందుకు ప్రత్యేక సౌకర్యం ఉందన్నారు.

విశాలమైన స్థలంతో విజయవాడలోనే అత్యంత పెద్ద ఆభరణాల స్టోర్‌గా పేరు పొందిన సావి గోల్డ్ అండ్ డైమండ్స్, బంగారం, వజ్రాలు, మరియు పోల్కీ ఆభర ణాల విస్తృతమైన శ్రేణిని అందిస్తోంది. కస్టమర్ల సుకు మారమైన అభిరుచులను తీర్చడంలో సావి విశిష్ట తను ప్రదర్శిస్తుందని అని స్థాపకులు ప్రవీణ కుమార్, సుశీల కుమార్, సంజయ్ కుమార్, రుణికి జైన్, నూరజ్ జైన్, విటిన్ జైన్, వీరేన్ జైన్, మరియు మెహుల్ జైన్ తెలిపారు.

ఆర్‌పీఎఫ్ సిబ్బందికి క్యాంటిన్, నూతన వాహనాలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆర్పీఎఫ్ సిబ్బంది అందులు పని చేసి ఉద్యోగ విరమణ చేసిన వారి కోసం కేంద్రహోం శాఖ పోలీస్ కళ్యాణ్ భండార్ పేరుతో రూ.10 లక్షల నిధులతో డివిజనల్ కార్యాలయంలో ఆర్పీఎఫ్ డ్రై క్యాంటీన్‌ను,విజయవాడ డివిజన్‌లో ఆర్‌పిఎఫ్ కోసం కొనుగోలు చేసిన 38 సీట్ల కొత్త బస్సు,ఎనిమిది బుల్లెట్ మోటార్ సైకిళ్లను డివిజనల్ కార్యాలయంలో సోమవారం డిఆర్‌ఎం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేలో శాంతి భద్రతలను కాపాడటానికి నిత్యం విధుల్లో ఉండంట వలన కుటుంబాని దూరంగా ఉండవలసి వస్తుందని దాంతో ఆ కుటుంబాలకు కావలసి నిత్యావసర సరుకులు వంటివి తీసుకురావటానికి తక్కువ ధరలకు మినీ సూపర్ బజార్ వంటిది ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ క్యాంటిన్‌లో ప్రస్తుతం ఆర్పీఎఫ్‌లో కేవలం ఉద్యోగం చేస్తున్న వారు,ఉద్యోగ విరమణ చేసిన కుటుంబాలు వారు మాత్రమే అర్హులు వారికి కెపికెబి(కేంద్రీయ పోలీస్ కళ్యాణ్ భండార్)పేరుతో లబ్ధిదారులకు ఒక కార్డు అందజేస్తారు దానిని యాక్సెస్ చేసి రాయితీ ధరలకు కొనుగోలు చేసుకొవచ్చు అన్నారు.

ఆర్పీఎఫ్‌కు కొత్త వాహనాలు: విజయవాడ డివిజన్ ఆర్‌పిఎఫ్ కోసం కొనుగోలు చేసిన 38 సీట్ల కొత్త బస్సు, ఎనిమిది బుల్లెట్ మోటార్‌సైకిళ్లను కూడా డిఆర్‌ఎం జెండా ఊపి ప్రారంభించారు. ఈ వాహనాలను విజయవాడ-గూడూరు, విజయవాడ-విశాఖపట్నం, విజయవాడ-మచిలీపట్నం-నరసాపురం సెక్షన్ల పరిధిలోని వివిధ క్షేత్రాలకు ఆర్‌పిఎఫ్ సిబ్బందిని తరలించేందుకు ఈ బస్సు ఉపయోగించటంతో పాటు రైల్వేలోగాని రైల్వేస్టేషన్‌ల్లో శాంతిభద్రతలకు హాని కలిగించే సంఘవిద్రోహ మూలకాలకు వ్యతిరేకంగా దాడులు వంటి వాటిని అరికట్టడానికి ఉపయోగించనున్నారు. ఈ సందర్భంగా డిఆర్‌ఎం వాహన తాళాలను నియమించిన డ్రైవర్లకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఏడీఆర్ఎంలు పీఈ ఎడ్విన్ (మౌలిక సదుపాయాలు),శ్రీనివాస్ రావు కొండ, ఏడీఆర్‌ఎం (ఆపరేషన్స్), విజయవాడ డివిజన్ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ వల్లేశ్వర్ బాబూజీ తోకల,డివిజన్ అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ జి. మధుసూదనరావు,ఇతర ఉన్నతాధికారులు,ఆర్‌పిఎఫ్ అన్ని శాఖల ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

నిధుల విడుదలకు కార్యాచరణ సిద్ధం చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : జిల్లా కలెక్టరేట్‌లో మీకోసం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జిల్లాలో అమలుచేస్తున్న పథకాలను అమలు చేసే శాఖల వారీగా కార్యాచరణ సిద్ధం చేయాలని, దీనిపై సమీక్ష జరుగుతుం దన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు సత్వరమే నిధులు విడుదలకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశం చారు. సోమవారం జరిగిన ఈ సమా వేశంలో క్యాన్సర్ స్క్రీనింగ్ మొబైల్ వాహనం ద్వారా గ్రామాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య పరీక్షలు నిర్వహించ టకు షెడ్యూల్ రూపొందించాలని ఆదే శించారు. జాయింట్ కలెక్టర్ గీతాంజలీ శర్మ మాట్లాడుతూ వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరు కాని పక్షంలో క్రింది స్థాయి అధికారులు సరైన సమాచారంతో హాజరు కావాల న్నారు. డిఆర్‌ఓ కె. చంద్రశేఖర రావు మాట్లాడుతూ అర్జీల పరిష్కారానికి సంబంధించి ఆయా శాఖల జిల్లా కలెక్టర్ వారి ఎండార్స్‌మెంట్‌తో పరిష్కరించాల్సి ఉంటుందని, కోర్టు కేసులకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కె. ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవ, ఆర్డీఓ కె. స్వాతి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి, డి ఎం అండ్ హెచ్ఓ డా. శర్మిష్ఠ, డ్వామా పీడి ఎన్.వి. శివప్రసాద్ యాదవ్, డిఎస్ఓ వి. పార్వతి తదితరులు పాల్గొన్నారు.

గుండె పోటుతో సీపీఐ సభ్యుడు మృతి

విశాలాంధ్ర-గన్నవరం: గుండె పోటుతో సీపీఐ సభ్యులు గురువిందపల్లి పీటర్ జాన్ విక్టర్ బాబు(69) ప్రవేట్ ఆస్పత్రిలో ఉదయం 10 గంటలకు మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు. ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విక్టర్ బాబు గొల్లనపల్లి ఐసియం స్కూల్‌లో 30 సంవత్సరాలు మాస్టర్‌గా పని చేశారు. ప్రస్తుతం పాస్టర్‌గా పని చేస్తున్నారు. ఆయన భౌతిక కాయాన్ని గన్నవరం సీపీఐ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, పట్టణ కార్యదర్శి కాట్రగడ్డ రామచంద్ర జోషి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముక్కమాల ఉమామహేశ్వరావు,, కార్యవర్గ సభ్యులు కట్టవరం విజయరావు, సభ్యులు సుందరవు, సువర్ణ రాజు, సీపీఐ జెండా కప్పి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. విక్టర్ బాబు అంతిమయాత్ర మంగళవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని కుమారుడు జి.సజీవన్ నాథ్ తెలిపారు.

వలంటీర్ల వ్యవస్థపై లోకేష్ ప్రకటన సిగ్గు చేటు

విశాలాంధ్ర-విజయవాడ: వాలంటీర్ వ్యవస్థ కొనసాగించే అవకాశం లేదని మంత్రి నారా లోకేష్ ప్రకటించడం సిగ్గుచేటని ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం వాలంటీర్లను రెన్యువల్ చేయలేదని కుటమి పెద్దలకు తెలియదా అని ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంకా గోవింద రాజులు, రాష్ట్ర కార్యదర్శి జి మమతా విమర్శించారు. పెండింగ్లో ఉన్నటువంటి గౌరవ వేతన బకాయలు చెల్లించాలని కోరుతూ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ధ్యాన చంద్ర గారికి వాలంటీర్లు సామూహికంగా వినతిపత్రం సోమవారం అందజేశారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం వద్ద గల వినాయక వద్దనుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించే మున్సిపల్ ఆఫీస్ ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు అందజేశారు ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ వాలంటీర్లు ఇక్కడ వ్యవస్థ కొనసాగించే అవకాశం లేదని నారా లోకేష్ మాట్లాడటం సరికాదని ఎవరో కన్న బిడ్డకు పేరేలా పెడతామని వారి మంత్రి చెప్పారని ప్రస్తావించడం సిగ్గుచేటును ఎవరో కన్న బిడ్డను కొనసాగిస్తామని ఎన్నికల్లో చెప్పి ఓట్లేపించుకోవడం సబబా అని విమర్శించారు. వాలంటీర్లను కొనసాగించాలని బకాయిలను చెల్లించాలని వినతి పత్రాలు అందజేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించకపోతే ప్రజా బ్యాలెట్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వాలంటీర్లను ప్రజలను సమీకరించి మంత్రులు ఎమ్మెల్యేల ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ,షైనీ,భాను,నరేష్,కళ్యాణ్,రాజకుమార్,దమ్ము రమేష్, పూజిత, కల్పన, దాసరి. శ్రీలక్ష్మి, చంద్రశేఖర్, స్వప్న, తేజస్విని,శిరీష,ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

ఎల్వీపీఈఐలో ప్లాక్ బ్రాకీథెరపీ చికిత్స విజయవంతం

విశాలాంధ్ర-విజయవాడ: కంటి క్యాన్సర్ సంరక్షణలో విప్లవాత్మకంగా పేరొందిన ఆంధ్రప్రదేశ్ లోని మొట్టమొదటి ప్లాక్ బ్రాకీథెరపీ ప్రక్రియను విజయవాడ ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ వైద్యులు విజయవంతంగా చేసారు. ఈ మేరకు కోడె వెంకటాద్రి చౌదరి ప్రాంగణం ఎల్వీపీఈఐ కంటి వైద్య నిపుణులు డాక్టర్ అనసూవ గంగూలీ కపూర్ మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రక్రియ ఒక చారిత్రాత్మక మైలురాయిగా ఇది ఒక వినూత్న ఆవిష్కరణ గా చెప్పారు. స్థానిక రేడియేషన్ ఆంకాలజిస్టులు విజయవాడ అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ కి చెందిన డాక్టర్ టి. క్రాంతి కుమార్, మణిపాల్ హాస్పిటల్ కి చెందిన డాక్టర్ రామకృష్ణ వి, రేడియేషన్ ఫిజిసిస్ట్ సురేష్ తమ సహకారాన్ని అందించారన్నారు.హైదరాబాద్ అపోలో క్యాన్సర్ హాస్పిటల్ లో రేడియేషన్ ఫిజిసిస్ట్ పద్మ గణేశన్,డైరెక్టర్ మరియు సీనియర్ ఆంకాలజిస్ట్ డా విజయ్ ఆనంద్ రెడ్డి మార్గదర్శకత్వంలో ఈ ప్రక్రియ విజయవంతంగా జరిగిందన్నారు.

కంటి క్యాన్సరు చికిత్సలో ప్లాక్ బ్రాకీథెరపీ ఒక అత్యాధునిక ప్రక్రియ అన్నారు. ప్లాక్ బ్రాకీథెరపీ కోరొయిడల్ మెలనోమా, కోరొయిడల్ హెమాంజియోమా, రెటినల్ వాస్కులర్ ట్యూమర్లు, మరియు ఇతర కంటి ఉపరితల ట్యూమర్ల వంటి ఇంట్రాఆక్యులర్ ట్యూమర్లకొరకు ప్రధానంగా ఉపయోగించబడే ఒక అధునాతన చికిత్స అన్నారు.

పుస్తక పఠనం యువతకు ప్రయోజనకరం..

విశాలాంధ్ర-విజయవాడ: దేశ ప్రముఖులను సంబంధించిన వివిధ పుస్తకాలను చదవడం యువతకు ఎంతో ప్రయోజనకరమని కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ ఆంధ్రప్రదేశ్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ రాజేంద్ర చౌదరి సూచించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న 35వ పుస్తక మహోత్సవంలో భాగంగా సోమవారం 132,, 133 లో ఏర్పాటు చేసిన పబ్లికేషన్స్ డివిజన్ స్టాల్ ను సందర్శించి ప్రత్యేక పుస్తకాలతో ఏర్పాటు చేసిన విభాగాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేంద్ర చౌదరి మాట్లాడుతూ పబ్లికేషన్ డివిజన్ ఎంతో కాలంగా ఎన్నో అరుదైన పుస్తకాలని ప్రజలకు అందిస్తుందని, ముఖ్యంగా సివిల్ సర్వీసెస్ ఉద్యోగార్థులకు ఉపయోగపడే ఎన్నో పుస్తకాలను అందుబాటులోకి తీసుకొచ్చిందని పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుల జీవితాలు, రాష్ట్రపతి భవన్ కు సంబంధించిన పుస్తకాలు, అదేవిధంగా రాష్ట్రపతి, ప్రధాన మంత్రుల ప్రసంగాలతో రూపుదిద్దుకున్న పుస్తకాలను ఇక్కడ ఏర్పాటు చేశామని వీటి ద్వారా ముఖ్యంగా యువత ప్రయోజనం పొందాలని సూచించారు, ఈ కార్యక్రమంలో దూరదర్శన్ విజయవాడ ఉపసంచాలకులు కొండలరావు, ఆల్ ఇండియా రేడియో విజయవాడ సహాయ సంచాలకులు సాయి వెంపాటి, పబ్లికేషన్స్ డివిజన్, హైదరాబాద్ సహాయ సంచాలకులు సిరాజుద్దీన్ మొహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌యూడీ లైఫ్ మిడ్‌క్యాప్ మొమెంటం ఇండెక్స్ ఫండ్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ: స్టార్ యూనియన్ డై ఇచి లైఫ్ ఇన్సురెన్స్ కో లిమిటెడ్ నూతన సంవత్సరంలో ఎస్ యూడీ మిడ్‌క్యాప్ మొమెంటం ఇండెక్స్ ఫండ్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. భారతదేశం యొక్క శక్తివంతమైన మిడ్-క్యాప్ మార్కెట్ వృద్ధి సామర్థ్యాన్ని వినియోగించుకోవడానికి పాలసీదారులకు ఉత్తేజకరమైన అవకాశాన్ని అందిస్తున్నట్టు ఆ సంస్థ ప్రతినిధి ప్రశాంత్ శర్మ చెప్పారు. మిడ్‌క్యాప్ కంపెనీలు నిరూపితమైన వ్యాపార నమూనాను కలిగి ఉంటాయని, ఎస్ యూడీ లైఫ్ మిడ్‌క్యాప్ మొమెంటం ఇండెక్స్ ఫండ్, దాని 6-నెలల రీబ్యాలెన్సింగ్‌తో, బలహీనమైన వాటిని క్రమపద్ధతిలో తొలగిస్తూనే అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న స్టాక్‌లను హైలైట్ చేస్తుందన్నారు. ఈ ఫండ్ నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 మొమెంటం 50 ఇండెక్స్‌ను ట్రాక్ చేస్తుందని, ఇది రెండు శక్తివంతమైన పెట్టుబడి వ్యూహాలను మిళితం చేస్తుందని చెప్పారు.

సీల్డ్ టెండర్లకు అనుమతి

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనికిరాని పేపర్లను, పాత కాగితాలను డిస్పోజల్ వినియోగం లేని దాదాపు టన్ను కొనుగోలుకు సంబంధించి సీల్డ్ టెండర్లను ఆహ్వానించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి కె. చంద్రశేఖర రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 6వ తేదీ సోమవారం నుండి 16వ తేదీ వరకు జిల్లా రెవెన్యూ అధికారి కార్యాలయ చాంబర్ నందు సీల్డ్ బాక్స్ ఏర్పాటు చేయడజరిగిందని, కార్యాలయ పనిదినాల్లో కొటేషన్లను సమర్పించవచ్చని అన్నారు. నిర్ణీత గడువు లోగా దాఖలు చేసిన అర్హత గల దరఖాస్తులను పరిశీలించి అత్యదిక కొటేషన్ కోడ్ చేసిన దరఖాస్తు దారునికి పనికిరాని పేపర్లు, పాత కాగితాలు, పాత డిస్పోసల్స్ కొనుగోలు చేసుకునేందుకు అర్హత పరిగణించడం జరుగుతుందని డిఆర్ఓ కె. చంద్రశేఖర రావు ఒక ప్రకటనలో తెలిపారు.

పర్యాటక అభివృద్ధికి తోడ్పాటు అందించండి

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : మాచర్ల మండలంలోని ప్రసిద్ధిగాంచిన అనుపు బౌద్ధ పర్యాటక రంగ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్ కోరారు. అనుపుకు ప్రపంచ దేశాల నుంచి బుద్దిస్టులతో పాటు పర్యాటకులు వస్తున్నారని, అనుపులో సౌకర్యాలను మెరుగుపరచాలని విన్నవించారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ అతిథి గృహాల అభివృద్ధి: మంత్రి

విశాలాంధ్ర - మోపిదేవి: కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ అతిథి గృహాలను అభివృద్ధి చేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితమ్మ అన్నారు. సోమవారం మోపిదేవి బీసీ ఆశ్రమ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్ శంకరన్ రిసోర్స్ సెంటరును ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. పాఠశాల మొత్తం స్వయంగా తిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ జగన్ నా ఎస్సీలు, నా బీసీలు అని ఓట్లు వేయించుకుని అదే ఎస్సీ, బీసీల పిల్లలు చదువుకునే వసతి గృహాలు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలను నిర్లక్ష్యం చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ హాస్టళ్ళు కనీస మరమ్మతులకు నోచుకోలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఆరు నెలల్లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు పదిసార్లు సంక్షేమ హాస్టళ్ళపై సమీక్షలు నిర్వహించి, గత ఐదేళ్లలో జరిగిన దారుణ నిర్లక్ష్యంతో ఏర్పడిన సమస్యలు గుర్తించి, కార్పొరేట్ రెసిడెన్షియల్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ వసతి గృహాలు అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. వసతి గృహాల్లో ఇన్వర్టర్ సౌకర్యం కల్పించామన్నారు. అభివృద్ధికి, మరమ్మతులకు నిధులు కేటాయించామన్నారు. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో వసతి గృహాలు నిర్మించిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితం త్యాగం చేసిన ఎస్ఆర్

శంకరన్ స్ఫూర్తి విద్యార్థులకు అందించేందుకు కూటమి ప్రభుత్వం ఆయన పేరుతో రాష్ట్రంలో 104 రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగాల కల్పనకు మంత్రి నారా లోకేష్ దేశ, విదేశాలు తిరిగి రాష్ట్రానికి పరిశ్రమలు, ఐటీ సంస్థలు తెస్తున్నారన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులు, యువతకు ఉజ్వల భవిష్యత్ అందించేందుకు కృషి చేస్తున్నారన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని తీరప్రాంత మత్స్యకార కుటుంబాల పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు తన తండ్రి మండలి వెంకట కృష్ణారావు రాష్ట్ర విద్యా శాఖ మంత్రిగా 1977 అక్టోబర్ నెలలో ఈ పాఠశాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 1977 దివిసీమ ఉప్పెన పరిణామాల అనంతరం తీర గ్రామాల్లో తల్లిదండ్రులను కోల్పోయిన 200 మంది పిల్లలను పాఠశాలలో చేర్చి వారికి విద్య నేర్పినట్లు తెలిపారు. అనేక ఇబ్బందులు ఎదురైనప్పటికీ తీరప్రాంత మత్స్యకార కుటుంబాల్లో విద్యా వెలుగులు నింపేందుకు ఏర్పాటు చేసిన ఈ పాఠశాలలో కూటమి ప్రభుత్వం రిసోర్స్ సెంటర్ కూడా ఏర్పాటు చేసి విద్యార్థులకు అధునాతన విద్యా సదుపాయాలు సమకూర్చడం శుభ పరిణామం అన్నారు. మత్స్యకార విద్యార్థుల విద్యాభివృద్ధికి తన తండ్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు కన్న కలలు నేటికీ నిజమవుతున్నాయి అన్నారు. గొప్ప మానవతావాది, దేశంలో గొప్ప ఆదర్శనీయ ఐఏఎస్ అధికారి, పాలనా దక్షుడు ఎస్ఆర్ శంకరన్ గొప్పదనం నేటి విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. నియోజకవర్గంలో అద్దె భవనాల్లో ఉన్న వసతి గృహాలకు స్థలాలు సమకూర్చి స్వంత భవనాల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. ఈ పాఠశాలలో ఏర్పాటు చేసిన రిసోర్స్ సెంటరును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి రాష్ట్ర మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మధ్యాహ్న భోజనం చేశారు.

కార్యక్రమంలో నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, నియోజకవర్గ టీడీపీ అబ్జర్వర్ కనపర్తి శ్రీనివాసరావు, బీసీ వెల్ఫేర్ శాఖ డైరెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున, అడిషనల్ డైరెక్టర్ డి.చంద్రశేఖర్ రాజు, జాయింట్ డైరెక్టర్ ఆర్.శ్రీధర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జీ.రమేష్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఏ.దివ్య, ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పీటీసీ మెడబలిమి మల్లికార్జునరావు, సర్పంచ్ నందిగం మేరీరాణి పాల్గొన్నారు.

ప్రేమ,సేవే నాయకత్వ పటిష్టతకు మూలం: హజరత్తయ్య గుప్తా

విశాలాంధ్ర-విజయవాడ: ప్రతి నాయకుడు సేవా భావం కలిగి ప్రేమ ఆప్యాయత తో అభాగ్యుల ను అక్కున చేర్చుకుంటే లబ్ధిదారులలో స్వాంతన చేకూరడమే కాకుండా , నాయకత్వా నికి సొగసులు అద్దబడి పటిష్టత ఒనగూడ బడుతుంది అని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. వాసవి క్లబ్ విజయవాడ పెరల్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నగరంలోని ఇంద్ర ప్రకర్ష పంక్షన్‌హాల్‌లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అవసరార్ధపు సేవలు, శాశ్వత ప్రణాళికా బద్ధంగా సేవా కార్యక్రమాలు చేపట్టాలని, పేద విద్యార్థులకు ఉపయోగపడే విధం గా రూపకల్పన చేసుకోవాలని సూచించారు. నూతన

అధ్యక్ష కార్య దర్శి కోశాధికారిగా బిందు మాధవి, భవాని, శ్రీప్రియ లచే జిల్లా 203 ఎ గవర్నర్ అన్నం సాయి సునీత ప్రమాణ స్వీకారం చేయించారు. ఆనంద నిలయం అనాధ ఆశ్రమానికి నెలకు సరిపడా నిత్యావసరాలు గుప్తా చేతుల మీదుగా అందచేసారు. గ వాసవి సభ్యులు ఐక్యతికి, ఉన్నతికి పాటుబడతామని ప్రతిజ్ఞ చేయించగా, తొలుత సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సభ్యులకు ఆటలు నిర్వహించారు సభలో ఆదిశేషు, పీవీడీ ప్రసాద్, హరిప్రసాద్, సూర్యప్రకాశ్, కేశవ, రాఘవ, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

మహనీయుల జీవితాలు స్ఫూర్తిదాయకం: మండలి

విశాలాంధ్ర - చల్లపల్లి: మహాత్మా జ్యోతిరావు ఫూలే, బిఆర్. అంబేద్కర్, స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ తదితర మహనీయుల జీవితాలు విద్యార్థులకు స్ఫూర్తి కావాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. హైదరాబాద్ లో స్థిరపడి వ్యాపారవేత్త, చల్లపల్లికి చెందిన రామిశెట్టి ఫణికృష్ణ ఆర్థిక సహకారంతో చల్లపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 413 మంది విద్యార్థినీ, విద్యార్థులకు సర్టిఫికెట్లు దాచుకునే ఫోల్డర్స్ పంపిణీ, వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమం స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో సోమవారం జరిగింది. విశ్రాంత ప్రిన్సిపాల్ టి.సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నన్నయ యూనివర్శిటీ మాజీ ఉపకులపతి ఎం. ముత్యాలనాయుడు, యువనేత మండలి వెంకట్రామ్, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయరాధిక, వైస్‌ఎంపీపీ మోర్ల రాంబాబు, ఎమ్మీవో పి.వెంకటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

జిల్లాలో 15.4 లక్షల మంది ఓటర్లు: కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల జాబితా సమరణ 2025 లో భాగంగా జిల్లాలో 15 లక్షల 40 వేల 356 మంది ఓటర్లు నమోదయి ఉన్నారని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ తెలిపారు. మొత్తం 15,40,356 మంది ఓటర్లలో 7,46,385 మంది పురుషులు, 7,93,916 మంది స్త్రీలు, 56 మంది థర్డ్ జెండర్ ఉన్నారన్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఓటర్ల వివరాలు

ఈ నెల 6వ తేదీ సోమవారం నాటికి జిల్లాలో ఓటర్ల వివరాలు నియోజక వర్గాల వారీగా

గన్నవరం మొత్తం ఓటర్లు 2,79,593 వారిలో పురుషులు 1,34,481, స్త్రీలు 1,45,101, దర్డ్ జెండర్ 11 మంది ఉన్నారు.

గుడివాడ మొత్తం ఓటర్లు 2,04,723 వారిలో పురుషులు 97,920, స్త్రీలు 1,06,790, థర్డ్ జెండర్ 13 మంది ఉన్నారు

పెడన మొత్తం ఓటర్లు 1,67,474 వారిలో పురుషులు 82,923, స్త్రీలు 84,551, థర్డ్ జెండర్ 0

మచిలీపట్నం మొత్తం ఓటర్లు 1,96,757 వారిలో పురుషులు 94,812, స్త్రీలు 1,01,934, థర్డ్ జెండర్ 11

అవనిగడ్డ మొత్తం ఓటర్లు 2,12,217 వారిలో పురుషులు 1,04,501, స్త్రీలు 1,07,701. థర్డ్ జెండర్ 15

పామర్రు మొత్తం ఓటర్లు 1,84,541 వారిలో పురుషులు 89,359, స్త్రీలు 95,179, థర్డ్ జెండర్ 3

పెనమలూరు మొత్తం ఓటర్లు 2,95,051 వారిలో పురుషులు 1,42,389, స్త్రీలు 1,52,660. థర్డ్ జెండర్ 2

2024 సంవత్సరం 29 అక్టోబర్ నుండి జనవరి 6 2025 వరకు 2,087 చేర్పులు, 1,458 తొలగింపులు మొత్తం గా 1,419 మంది ఓటర్లు జాబితాలో చేరడమైంది.

18 సంవత్సరాల నుండి కొత్త ఓటర్లుగా నమోదైన వారు 968 మందిఉన్నారు. ఓటరు నమోదు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, 18 సంవత్సరాలు నుండి అర్హత కలిగి ఇంక ఓటరుగా నమోదు కాని వారు ఎవరైనా ఉంటే ఓటరుగా నమోదుకు దరఖాస్తు చేసుకోవలసినదిగా కోరడం జరిగిందన్నారు.

ఆన్‌లైన్ ద్వారా, ఓటర్ హెల్ప్‌లైన్ యాప్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని, ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ కోరారు.

CHANGE OF NAME

I, G.TIRUPATI RAO (Old Name) S/o. G.Venkateswarlu, R/o. D.No. 48-16-6A, CTF-6, Venkata Enclave, Sri Ramachandra Nagar, Vijayawada, NTR Dist., AP. I have Changed My Name is **GULLAPUDI TIRUPATI RAO** (New Name). Here after My Name is known as **GULLAPUDI TIRUPATI RAO.**

డాక్యుమెంట్స్ పోయినవి

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం, జగ్గయ్యపేట పట్టణానికి చెందిన జోగిపర్తి పూర్య వెంకట రాజేష్, తండ్రి వి.నారాయణ అనే నేను సాయిబాబా టెంపుల్‌రోడ్డులో నివానముంటున్నాను. నేను కోదాడ రోడ్డులోని ఆంధ్రాబ్యాంకుకు పని నిమిత్తం వెళ్ళి తిరిగి వస్తుండగా నాకు సంబంధించిన మూడు లింకు డాక్యుమెంట్స్ నెం.**1511/2015**, నెం.**786/2004** మరియు నెం.**391/1992** గలవి ఎక్కడో జారిపడిపోయినవి. ఎంత వెతికననూ కనిపించలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సులో అందజేయగలరు.

జోగిపర్తి సూర్య వెంకట రాజేష్,
సాయిబాబా టెంపుల్ రోడ్డు, జగ్గయ్యపేట,
ఎన్టీఆర్ జిల్లా. సెల్ : **9848089574.**

శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానము
పెనుగంచిప్రోలు, యన్.టి.ఆర్.జిల్లా

Computer No.21592/2024, Dt.06-01-2025

షార్ట్ టెండర్ - కం- బహిరంగ వేలము ప్రకటన (మొదటి పర్యాయము)

1. **ది.01.04.2025** నుండి **ది.31.03.2027** వరకు అనగా 2 సంవత్సరముల కాల పరిమితికి దేవస్థానం ప్రాంగణం, క్యాంటిన్ ప్రక్కన గల షాపులు 19 నెం, ధరావత్తు **రూ.20,000/- (షాపు ఒక్కింటికి)**
2. హోమగుండం వైపు షాపులు 15 నెం. ధరావత్తు రూ.10,000/-(షాపు ఒక్కింటికి)
3. మున్నేరు దారి వెంబడి షాపులు 14 నెం. ధరావత్తు రూ. 20,000/- (షాపు ఒక్కింటికి)
4. మున్నేరు వెంబడి కూల్ డ్రింక్ షాపు-1, బొమ్మల షాపు-1, సత్రములలో కూల్ డ్రింక్ షాపు -1 నిర్వహణ లైసెన్సు హక్కు ధరావత్తు **రూ.50,000/-** (షాపు ఒక్కింటికి)
5. సంచారముగా 5 సోడా బండ్లు ఏర్పాటు ధరావత్తు **రూ.10,000/-** (షాపు ఒక్కింటికి)

షరతులు:

పై టెండర్ షెడ్యూల్స్ జారీ **తేది.10.01.2025** నుండి **ది.26.01.2025** వరకు, **టెండర్ దాఖలు తేది. 27.01.2025** ఉదయం **గం.11.00** వరకు. అదే రోజు ఉ.గం **11.15 ని**ల తరువాత నిర్వహించు బహిరంగ వేలములు ముగిసిన తదుపరి హాజరైన టెండర్ దారుల సమక్షంలో టెండర్ బాక్సు తెరువబడును. మిగిలిన వివరములు దేవస్థాన కార్యాలయ పనివేళలలో సంప్రదించగలరు.

శ్రీ అమ్మవారి సేవలో
బి. హెచ్.వి.యస్.యన్. కిషోర్ కుమార్,
డిప్యూటీ కమిషనర్ మరియు కార్య నిర్వహణాధికారి

సమస్యల పరిష్కారానికి కృషి: ప్రశాంత్

విశాలాంధ్ర-విజయవాడ: ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కష్టపడి పని చేయండి.. ఉద్యోగులు సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని కమర్షియల్ ట్యాక్స్ విజయవాడ నోడల్ డివిజన్ జాయింట్ కమిషనర్ ఎస్ ప్రశాంత్‌కుమార్ హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ కమర్షియల్ టాక్సెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పట్టిపల్లి రామస్వామి తదితర ఉద్యోగులు సోమవారం జేసీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందిజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను ఆయనకు వివరించగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎం వెంకటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి ఈ మోహన్ దాస్, కోశాధికారి సిహెచ్ సువర్ణ రాజు. ఎన్టీఆర్ అండ్ కృష్ణా జిల్లా ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షుడు పరసా విద్యాసాగర్, ఇతర అసోసియేషన్ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సమ్మెబాటలో మధ్యాహ్న భోజన కార్మికులు

విశాలాంధ్ర-పెడన: ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి (ఏఐటీయూసీ అనుబంధం) దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం విద్యాశాఖ కార్యాలయాల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్నట్లు మిడ్ డే మీల్స్ ప్రతినిధులు సోమవారం తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు రూ. 10వేలు చేయాలని, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను 30 రూపాయలకు పెంచాలని, పని చేసే ప్రాంతంలో కార్మికుల భద్రత పలు అంశాలపై మంగళవారం నల్ల బ్యాడ్జీలు ధరించి ఎంఈఓ కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

నేడు డయల్ యువర్ డీఎం

విశాలాంధ్ర-ఆటోనగర్: ప్రయాణీకులు సమస్యలు తెలుసుకున్నేందుకు ఆటోనగర్ ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు డీపో మేనేజర్ ప్రవీణ్‌కుమార్ సోమవారం ఒ ప్రకటన విడుదల చేశారు. మంగళవారం 11 నుంచి 12 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. డిపో పరిధిలోని ప్రజలు, ప్రయాణీకులు తమ సమస్యలు తెలియజేసి డిపో అభివృద్ధికి తగిన సలహాలు, సూచనలను ఇవ్వాలని ఆయన కోరారు. డిపో అభివృద్ధికి ప్రజలు నుంచే వచ్చే పలు అంశాలను పరిశీలించి వాటిని అమలు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఏ కొండూరు: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన ఏ కొండూరు మండలంలోని రామచంద్రపురం పెద్ద తండా, మాన్సింగ్ తండా, దీప్లా నగర్ తండా, మాధవరం రేపూడి తండా, జానల్లగడ్డ గ్రామాలలో రక్షిత మంచినీటి ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి గ్రామాలలో ప్రజలకు అవసరమైన మౌలిక వస్తువులపై దృష్టి సారించిందని ఇప్పటికే రహదారుల నిర్మాణంతోపాటు గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేశామని చెప్పారు. మండల ప్రజానీకాన్ని ముఖ్యంగా గిరిజనులను కిడ్నీ వ్యాధులు పట్టిపీడిస్తున్నాయని కిడ్నీ వ్యాధుల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం 50 కోట్లతో కృష్ణా జలాలను పైపులైన్ ద్వారా గ్రామాల్లోని ప్రతి ఇంటికి అందేలా చర్యల్లో భాగంగా పైపులైన్ పనులు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నామని అన్నారు. కిడ్నీ బాధితులను టీడీపీ ప్రభుత్వం మాత్రమే ఆదుకొందని గత ఐదేళ్లలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం కిడ్నీ బాధితులను పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. తిరువూరు నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చటానికి ప్రయత్నిస్తానన్నారు. ఏ కొండూరు మండలాన్ని దత్తతు తీసు కొని మండలంలో ప్రజలకు కావలసిన అన్ని రకాల మౌలిక వసతులను సమకూరుస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నరాట్నాలు, ఆర్డబ్ల్యుసి ఎఈ లక్ష్మి, ఏవో షేక్ టిప్పు సుల్తాన్, టిడిపి మండల అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి, రోజా రాణి, డి సీ కమిటీ చైర్మన్ కే కోటేశ్వరరావు, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ వాసం మునియ, న్యాయంపల్లి రామకృష్ణ రామచంద్రపురం సర్పంచ్ ముచ్చు సీతయ్య, కృష్ణారావు పాలెం సర్పంచ్ పర్వతనేని నాగమల్లేశ్వరి చంద్రమోహన్ రావు, మాధవరం సర్పంచ్ కుక్కల సీతమ్మ వైకుంఠరావు, రేపూడి సర్పంచ్ వజ్రాల సత్యవేణి బ్రహ్మారెడ్డి, పెద్దతొండ సర్పంచ్ డి. లక్ష్మిరంగారావు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషి: గోకవరపు

విశాలాంధ్ర - గుడివాడ : నియోజవర్గంలోని ప్రతి పేద కుటుంబానికి, చిరువ్యాపారుల సమస్యలు, పేద విద్యార్థుల విద్యాకు అర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా నిధులు తీసుకువచ్చి అందుకోవడం తన బాధ్యత అని రాష్ట్ర అర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్ అన్నారు. స్థానిక బంటుమిల్లిరోడ్డులో అర్యవైశ్య సంఘాలు, అర్యవైశ్య యువత అధ్వర్యంలో ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అర్యవైశ్య సంఘుల నాయకులు తిరివీధి సుబ్బారావు, బెజవాడ బజేశ్వరరావు, కృష్ణాప్రసాద్, కొల్లి పవన్, శ్రీనివాస్, సుబ్బారావు మాట్లాడుతూ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సహకారంతో అర్యవైశ్యులకు పెద్దపీత వేసి గోకవరపు సునీల్‌కు రాష్ట్ర కార్పొరేషన్‌లో చోటు కల్పించడం తమ అదృష్టమన్నారు. అర్యవైశ్యులలో ఎంతో మంది పేద కుటుంబాలకు చెందిన వారు ఉన్నారన్నారు. వారికి వ్యాపారం నిర్వహించుకోవడం కోసం బ్యాంకుల ద్వారా రుణాలు, పరిశ్రమలలో ఉద్యోగాలు, ఉన్నత విద్యకు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్యవైశ్య ప్రముఖులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-తిరువూరు: ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్ అసోసియేషన్ ఏఐవైఎఫ్ అనుబంధ సంఘం సోమవారం 10వ సచివాలయం 19,20 వార్డుల సచివాలయం అడ్మిన్ కి ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి షేక్ సుభాని ఆధ్వర్యంలో వాలంటీర్ల వినతిపత్రం అందజేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాలంటీర్లను కొనసాగిస్తామని వాలంటీర్లకు పదివేల గౌరవ వేతనం ఇస్తామని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఎన్నికల సమయంలో చెప్పటంతో పాటుగా తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీల మేనిఫెస్టోలో కూడా వాలంటీర్లకు పదివేల గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. నేడు జరుగుతున్న క్యాబినెట్ సమావేశంలో వాలంటీర్ల గురించి చర్చించి వాలంటీర్లకు న్యాయం చేసేలా నిర్ణయం తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వాలంటీర్స్ అసోసియేషన్ ఏఐవైఎఫ్ అనుబంధ సంస్థ కోరడం జరిగింది. ఈ మాజీ నాయకులు షేక్ నాగుల్ మీరా,మాలపాటి ఉదయ్,పాలకుర్తి సునీల్ ,వాలంటీర్లు పాల్గొన్నారు.

పుదుచ్చేరి సీఎంను కలిసిన మంత్రి

విశాలాంధ్ర -మోపిదేవి: పుదుచ్చేరి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితమ్మ, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం జాతీయ రహదారి-216 మీదుగా ప్రయాణం చేస్తూ కృష్ణాజిల్లా మోపిదేవిలోని ఎస్-విహార్ హోటలులో భోజన విరామం కోసం ఆగిన పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామిని మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కలిసి సత్కరించారు. కార్యక్రమంలో ఏపీ గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, ఎస్ - విహార్ హోటల్ చైర్మన్ రాజులపాటి ప్రసాద్ దంపతులు, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, జనసేన నాయకులు గుడివాక శివరావు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ వర్క్ షాప్ ప్రారంభం

విశాలాంధ్ర-తిరువూరు: పట్టణ బైపాస్ రోడ్డులో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన హరి ఇంజనీరింగ్ వర్క్ షాప్‌లో తయారు చేసిన నూతన ఎలక్ట్రిక్ స్తంభాలు మరియు ఆగరు గోతులు వేసే మిషన్ ను శాసన సభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ వ్యవసాయ రైతులకు ఉపయోగపడే అనేక రకాల పని ముట్లు,ట్రాలీలు,ట్రాక్టర్ లోడర్స్, డోజర్స్ తయారు చేస్తారని అన్నారు. తిరువూరు అభివృద్ధిలో భాగంగా ఇలాంటి చిన్న చిన్న ఇండస్ట్రీస్ చాలా అవసరం అని ఇలాంటి మరెన్నో తిరువూరు చుట్టుపక్కల రావాలని దీని ద్వారా ఎంతో మందికి ఉపాధి కూడా లభిస్తుందని ఆయన తెలిపారు. అనంతరం ఈ యంత్రాలు ఎలా తయారు చేస్తారు ఏమేం ముడి సరుకు వాడతారు అని యంత్రాలు తయారు చేసే విధానం అన్నిటినీ పరిశీలించారు.

శాప్ చైర్మన్‌ను కలిసిన ఏపీ ఏపీకేకే కమిషన్ చైర్‌పర్సన్

విశాలాంధ్ర-విజ యవాడ స్పోర్ట్స్ : ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవినాయుడుని విజయవాడలోని వారి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రియేటివిటీ అండ్ కల్చర్ కమిషన్ చైర్పర్సన్ పొడపాటి తేజస్విని సోమవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. కల్చర్ కమిషన్ స్పోర్ట్స్ అథారిటీ సంయుక్తంగా యూత్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలనే అంశాలపై వారిరువురూ చర్చించారు.

కాంట్రాక్ట్ కార్మికులకు ప్రాధాన్యత కల్పించాలి

విశాలాంధ్ర-కార్పొరేషన్: కాంట్రాక్ట్ కార్మికులకు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య పోస్టులలో ప్రాధాన్యత కల్పించాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా, మినిస్టీరియల్ ఆల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దారా రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్రని కలిసి వినత పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు పేర్కొంటూ నగరంలో జరుగుతున్న పుష్కరాలు, కరోనా, దసరా, భవాని మాలలు, స్వచ్ఛ సర్వేక్షన్, సిల్ట్ తొలగింపు, ఎన్నికలు, అత్యవసర పనులు మరియు ఈ మధ్యకాలంలో వచ్చిన వరదలు సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులుగా సుమారు 60 మంది వరకు పనిచేయుచున్నారని, వీరందరూ గత ఐదు సంవత్సరాలుగా నగరంలో జరుగుతున్న పెద్దపెద్ద కార్యక్రమాలలో పారిశుద్ధ్య కార్మికులు అవసరమైనప్పుడల్లా వీరు వచ్చి పని చేయుచున్నారని అన్నారు. వీరందరికీ పారిశుద్ధ్య పనుల పట్ల పూర్తి అవగాహన ఉందని తెలిపారు. నగరపాలక సంస్థ నుండి అదనంగా తీసుకోనున్న పారిశుద్ధ్య కార్మికుల పోస్టులకు సీనియారిటీ ప్రకారం వీరిని తీసుకోవాలని కోరారు. పారిశుద్ధ్య పనుల పట్ల వీరికి అవగాహన ఉన్నందున, గత ఐదు సంవత్సరాలుగా వీరు చేసిన పనులను, వరదల సమయంలో వీరి అందించిన సేవలను గుర్తించి నగరపాలక సంస్థ నుండి తీసుకోనున్న పారిశుద్ధ్య కార్మికుల పోస్టులలో వీరికి ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు జక్కి జేమ్స్, నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తాం: ఎంపీ

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని చిన్ని హామీ ఇచ్చారు. విజయవాడలోని ఆ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఓఎస్డి డాక్టర్ వెలగా జోషి ప్రత్యేకంగా కలిశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, ఇప్పటివరకు ప్రభుత్వం దగ్గర జరిగిన చర్చలు, సమీక్షలకు సంబంధించిన సమగ్ర నివేదికను ఎంపీకి డాక్టర్ వెలగా జోషి అందజేశారు. నివేదికను పరిశీలించి ఆయన సానుకూలంగా స్పందించారు. విభజన చట్టంలోని నిబంధనల ప్రకారం 10వ షెడ్యూల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఉంది. పది సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో తెలంగాణలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆంధ్రప్రదేశ్ సంబంధించిన విద్యార్థులకు ప్రవేశాలు ఇవ్వటం లేదు. దీనివల్ల ఆంధ్రప్రదేశ్ చెందిన సుమారు 30 వేలకు పైగా విద్యార్థులు నష్టపోతున్న విషయాన్ని ఎంపీ కేసినేని చిన్ని దృష్టికి డాక్టర్ వెలగా జోషి తీసుకెళ్లారు. అంతేకాకుండా విద్యార్థులు నష్టపోవడం రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాన్ని కోల్పోవడం వంటి అంశాలను వెలగ జోషి ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఉన్న 30 వేల మంది ఓపెన్ యూనివర్సిటీ ద్వారా విద్యను పొందే అవకాశం ఉన్నప్పుడు వారందరికీ తగిన న్యాయం జరిగే విధంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. విద్య విషయంలో ఎన్డీఏ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని నాణ్యమైన విద్యను అందరికీ అందించటమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఇప్పటికే విద్యలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వెలగా జోషి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి సంబంధించిన ప్రతిపాదనలు ,ఇతర అంశాలతో కూడిన నివేదికను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు అందజేసి చర్చిస్తానని పార్లమెంట్ సభ్యులు కేసినేని చిన్ని హామీ ఇచ్చారు.